తానా అధ్యక్షులు (2021–2023) అంజయ్య చౌదరి లావు నిర్వహణలో, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా॥ ప్రసాద్ తోటకూర గౌరవ సంపాదకులుగా, ప్రముఖ సాహితీవేత్త కిరణ్‌ప్రభ ప్రధాన సంపాదకులుగా ఈ గ్రంథాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు 'సిరివెన్నెల సీతారామశాస్త్రి సమగ్ర సాహిత్యం' ఆరు సంపుటాలు ఇటు అమెరికాలోనూ, అటు భారతదేశంలోనూ లభ్యమవుతున్నాయి.

ఇదేనా మహిళలను గౌరవించడం!

అభిప్రాయం


ఆచార్య టి. షారోన్ రాజు

'ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దైవత్వం వికసిస్తుంది. ఎక్కడ స్త్రీలు పూజింపబడరో అక్కడ సత్కర్మలకు విలువ ఉండద'ని భారతీయ సంస్కృతి తెలియజేస్తోంది. త్రిశక్తి రూపంగా, ప్రకృతికి ప్రతిరూపంగా, ఆదిశక్తిగా స్త్రీని ఆరాధించడం, పూజించడం భారతీయ సంప్రదాయం. మాతృదేవోభవ అంటూ తల్లిని తొలి దైవంగా గౌరవించే విశిష్ట సంస్కృతి భారతీయుల సొంతం. వేదకాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు అన్ని రంగాలలో స్త్రీలను గౌరవించడం, ప్రోత్సహించడం జరుగుతోంది. పురాణేతిహాసాల నుంచి నేటి ఆధునిక సమాజం వరకు పరిశీలిస్తే వేదాధ్యయనం, కళలు, యుద్ధ నైపుణ్యాలు నుంచి నేటి ఆధునిక సమాజంలో విభిన్న బాధ్యతలను అలవోకగా నిర్వహిస్తున్నారు మన మహిళలు. అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, కూతురుగా, కోడలిగా విభిన్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే శక్తి కేవలం మహిళలకే ఉంది. తాను పుట్టినింటిని వదిలి, కుటుంబాన్నీ, బంధువులనూ వదలి, వేరొకరి ఇంటికి వెళ్లి వారికోసం నిస్వార్థంగా కృషి చేసే మహా మనిషి స్త్రీ మూర్తి.

భారత దేశంలో స్త్రీకి అత్యంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఆదిమ కాలం నుంచీ ఉంది. అటువంటి సమాజంలో నేడు జరుగుతున్న కొన్ని సంఘటనలు మనిషితనం దిగజారడానికి అద్దం పడుతున్నాయి. ఇటీవల రాష్ట్ర మంత్రి ఆర్.కె. రోజాపై తెలుగు దేశం పార్టీ మాజీ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఉన్నత స్థానంలో, మంత్రి పదవిలో ఉన్న మహిళ గురించి ఆ విధంగా వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రజలందరినీ కదిలించింది. మహిళలను కించపరచడం, దూషించడం, వారి పట్ల అసభ్యకరంగా వ్యవహరించడం ఎంతమాత్రం హర్షణీయం కాదు. దీనిపై స్త్రీ, పురుషులనే వ్యత్యాసం లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తీ స్పందించాల్సిన అవసరం ఉంది.

రాజకీయ విలువలు, మానవీయ విలువలు, ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలుగా ఈ వ్యాఖ్యలు నిలుస్తున్నాయి. సభ్య సమాజం బండారు ఉపయోగించిన పదజాలాన్నీ, వ్యాఖ్యల్నీ ముక్త కంఠంతో ఖండిస్తూ ఉంది. అంతరిక్షంలోకి సైతం మహిళలు వెళుతున్న ఈ కాలంలో ఇటువంటి అవమానాలకు మహిళలను గురిచేయడం సమంజసం కాదు. బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్త్రీ, పురుషులను సమానంగా చూడాలని కాంక్షించారు. స్త్రీల హక్కుల కోసం న్యాయ శాఖమంత్రి పదవికి సైతం రాజీనామా చేశారు. ఇటువంటి మహనీయులు పుట్టిన ఈ దేశంలో, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు విరుద్ధంగా మాట్లాడుతున్న వీరిని అంబేడ్కర్ వ్యతిరేక వాదులుగా చూడాల్సిన అవసరం ఉంది.



రాష్ట్రంలో ఎవరైనా సరే మహిళలను అవహేళన చేయడాన్నీ, అవమానకరంగా మాట్లాడటాన్నీ ఉపేక్షించరాదు. ఇటువంటి సంఘటనలపై న్యాయస్థానాలు సైతం స్వచ్ఛందంగా స్పందించాలి. సుమోటోగా వీటిని స్వీకరిస్తూ మహిళల హక్కుల పరిక్షణకు పాటుపడాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఒక పటిష్ఠ వ్యవస్థనూ, చట్టాన్నీ ఏర్పాటు చేసే దిశగా న్యాయకోవిదులు దృష్టి సారించాలి. ప్రజాస్వామ్య వాదులూ, మానవీయ వాదులూ అంతా దీనిని ఖండించాల్సిన అవసరం ఉంది. ఇది మనందరి సామాజిక బాధ్యత.

వ్యాసకర్త విద్యావిభాగాధిపతి, ఏయూ. । 94907 98631

నవరాత్రులు

నవరాత్రుల్లో తొమ్మిది అనేది చాలా విశిష్టమైనది. గర్భస్థ శిశువుగా ఉండేది తొమ్మిది మాసాలు. తొమ్మిది రోజులు శ్రద్ధతో పూజిస్తే గర్భవాసం మళ్లీ పొందక్కర్లేదు. కాశీలో 9 మాసాలో, 9 వారాలో, 9 రోజులో, కనీసం 9 రాత్రులో ఉండాలంటారు. నవగ్రహాలకు కూడా సంకేతమే. లోకంలో మనుషులంతా ఈ తొమ్మిది గ్రహాల కారకత్వాల లక్షణాలలోనే ఇమిడి పోతారు కాబట్టి తొమ్మిది రోజులు అమ్మవారిని ప్రార్థించడం ద్వారా నవగ్రహాల అనుగ్రహాన్ని పొందగలుగుతాము. తద్వారా మళ్లీ జన్మించనక్కరలేని పరిస్థితిని కల్పించుకో గలుగుతాము.

నవగ్రహాల్లో రాహు కేతువులను మినహాయిస్తే మిగిలిన ఏడు గ్రహాలు మనలోని ఏడు చక్రాలకు సంకేతం. ఈ ఏడు చక్రాలు శక్తిమంతమై సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతాము. ఇలా శక్తిని ఇంకా పెంచుకోగలిగితే కుండలినీ ప్రసారం బాగా జరిగి దైవత్వాన్నీ, అలాగే మోక్షాన్నీ సాధించడానికి ఉపయోగపడుతుంది. ఎలాగంటే అమ్మవారిని పూజించేటప్పుడు 'నేనే అమ్మవారిని' అన్న ఏకాత్మ భావన పొందడం ద్వారా దైవత్వ సాధనకు ఉపకరిస్తుంది.

కలశ స్థాపన అనేది పరిపూర్ణతకు సంకేతం. విగ్రహంలో జీవాన్ని సాక్షాత్కరింప చేసుకోవడానికి ప్రత్యేకంగా కలశంలో నీళ్లు పెట్టి, పండ్లు పెట్టి ప్రార్థన చేయడం చాలా మంచిది.

ఇలా నవ విధాలుగా సమస్త ప్రాకృతిక జీవశక్తితో మనల్ని రీఛార్జ్ చేసుకోవడమే నవ రాత్రుల పరమార్థం!

– ఆచార్య సి. వి. బి. సుబ్రహ్మణ్యం



పరిశ్రమలకు సకాలంలో రాయితీ, భూ కేటాయింపు

ఎస్‌ఐపీసీ సమావేశంలో సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశం



సాక్షి, అమరావతి: రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (ఎస్ఐపీసీ) సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కేఎస్ జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలు, సంస్థలకు సంబంధించి ప్రభుత్వం అందించే రాయితీలు, భూమి కేటాయింపు తదితర అంశాలు చర్చించగా, వాటికి కమిటీ ఆమోదం తెలిపింది. సీఎస్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో అవగాహన ఒప్పందాలు చేసుకున్న కంపెనీలు, సంస్థలు, ఆ తరువాత వచ్చిన కంపెనీలకు సంబంధించి ప్రభుత్వ పరంగా కల్పించాల్సిన రాయితీలు, భూ కేటాయింపు అంశాల్లోను, వాటిని సకాలంలో ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎస్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అజెండా, అందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అజెండా వారీగా ఆయా సంస్థలు, కంపెనీల ఏర్పాటుకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇంధన, ఆర్థిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.విజయానంద్, ఎస్.ఎస్. రావత్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, రాష్ట్ర పర్యాటక శాఖ సంస్థ ఎండీ కె.కన్నబాబు, నెడ్‌క్యాప్ ఎండీ రమణారెడ్డి, ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ సీఈఓ ఎల్ శ్రీధర్ రెడ్డి, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్ కుమార్, పరిశ్రమల శాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



పీజీ మెడికల్ సీట్ల కేటాయింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023–24 విద్యా సంవత్సరానికి పీజీ మెడికల్ కోర్సుల ప్రవేశాల్లో భాగంగా యాజమాన్య కోటా రెండో దశ కౌన్సెలింగ్ సీట్లను కేటాయిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు శనివారం సాయంత్రం నాలుగు గంటల్లోగా తమకు కేటాయించిన కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది.

'నర్సింగ్' వెబ్ ఆప్షన్ల నమోదుకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023–24 విద్యా సంవత్సరానికి పోస్ట్ బేసిక్ బీఎస్సీ(నర్సింగ్) రెండేళ్ల కోర్సులో కాంపిటెంట్ అథారిటీ కోటా సీట్ల భర్తీకి రెండో దశ కౌన్సెలింగ్ కోసం వెబ్ ఆప్షన్లను ఆహ్వానిస్తూ శుక్రవారం డాక్టర్ వైఎస్సార్‌ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యార్థులు https://ugpostbasic.ysruhs.com/ వెబ్‌సైట్‌లో శనివారం ఉదయం 11 గంటల నుంచి ఈ నెల 25వ తేదీ రాత్రి 10 గంటల్లోగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలని స్పష్టం చేసింది.





గాజాలో తీరని వ్యథ

ఆగని ఇజ్రాయెల్ వైమానిక దాడులు | దక్షిణ గాజా నుంచి వెనక్కి వస్తున్న జనం

- క్షతగాత్రులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- గాజాలో 4,137కి చేరిన మృతుల సంఖ్య
- ఇజ్రాయెల్‌లో 1,400 మందికిపైగా బలి

ఖాన్ యూనిస్/టెల్ అవీవ్/వాషింగ్టన్: ఇజ్రాయెల్–హమాస్ మధ్య అనూహ్యంగా మొదలైన యుద్ధం సాధారణ పాలస్తీనియన్ల ఉసురు తీస్తోంది. బతికి ఉన్నవారికి కడుపు నిండా అన్నం లేదు, కంటికి నిద్రలేదు. ఆకలి, అగచాట్లే మిగులుతున్నాయి. సేఫ్‌జోన్ అని భావించే దక్షిణ గాజాలో కూడా ఇప్పుడు భద్రత లేకుండాపోయింది. ఇజ్రాయెల్ సైన్యం ఆదేశాలతో ఉత్తర గాజా నుంచి దక్షిణ గాజాకు వలస వెళ్లిన జనం మళ్లీ వెనక్కి వచ్చేస్తున్నారు. దక్షిణ గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు ఉధృతంగా కొనసాగుతుండడమే ఇందుకు కారణం. శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ గాజాపై విరుచుకుపడింది. క్షిపణుల వర్షం కురిపించింది. ప్రధానంగా ఖాన్ యూనిస్ నగరంలో నష్టం అధికంగా జరిగింది. హమాస్‌కు చెందిన 100కుపైగా టార్గెట్లపై దాడులు చేశామని, మిలిటెంట్ల సొరంగాలు, ఆయుధ డిపోలను ధ్వంసం చేశామని ప్రకటించింది. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం శుక్రవారం 14వ రోజుకు చేరింది. ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టం పెరుగుతోంది. ఈ యుద్ధంలో గాజాలో ఇప్పటివరకు 4,137 మంది మృతిచెందారని, 12,500 మందికిపైగా జనం క్షతగాత్రులుగా మారారని గాజా ఆరోగ్య శాఖ తెలియజేసింది. మరో 1,300 మంది ఇంకా శిథిలాల కిందే ఉన్నారని, వారు బతికి ఉన్నారో లేదో చెప్పలేమని వెల్లడించింది. హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో 1,400 మందికిపైగా జనం మరణించారు. మిలిటెంట్ల అధీనంలో 203 మంది బందీలు ఉన్నట్లు గుర్తించామని ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు.

గాజాలో సేఫ్ జోన్లు లేవు

తమ లక్ష్యం కేవలం హమాస్ మిలిటెంట్లు మాత్రమేనని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి యోవ్ గల్లాంట్ చెప్పారు. గాజాలో హమాస్ గ్రూప్‌ను నిర్మూలించిన తర్వాత సాధారణ ప్రజలను తమ నియంత్రణలోకి తీసుకురావాలన్న ఉద్దేశం ఏదీ లేదని అన్నారు. గాజాలో ఇప్పుడు సేఫ్ జోన్లు అంటూ ఏవీ లేవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి నిర్ దినార్ చెప్పారు. గాజా అంతటా మిలిటెంట్ల స్థావరాలు, సొరంగాలు ఉన్నాయని, వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ సైన్యం ఇప్పుడు దక్షిణ గాజాపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో అక్కడ పరిస్థితులు దిగజారుతున్నాయని, జనజీవనం స్తంభించిపోతోందని, ఉత్తర గాజా నుంచి వచ్చినవారు వెనక్కి మళ్లుతున్నారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం అధికార ప్రతినిధి రవీనా శామ్‌దాసానీ చెప్పారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల కారణంగా క్షతగాత్రుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. గాజాలోని ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పరిమితంగా ఉన్న ఔషధాలు ఏ మూలకూ చాలడం లేదు. హాస్పిటళ్లలో కరెంటు లేకపోవడంతో డాక్టర్లు మొబైల్ ఫోన్ల వెలుగులో ఆపరేషన్లు చేస్తున్నారు. ఈజిప్టు నుంచి ఔషధాలు, నిత్యావసరాలు దిగుమతి చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నామని గాజా అధికారులు చెప్పారు.

ఇద్దరు అమెరికన్ల విడుదల!

తమ అధీనంలో ఉన్న బందీల్లో ఇద్దరు అమెరికన్లను విడుదల చేశామని హమాస్ సైనిక విభాగం అధికార ప్రతినిధి ఒకరు శుక్రవారం ప్రకటించారు. మానవతా దృక్పథంతో వారిని వదిలేసినట్లు తెలిపారు. అయితే, హమాస్ చెర నుంచి ఇద్దరు అమెరికన్లు విడుదలయ్యారా? లేదా? అనేది అమెరికా ప్రభుత్వం ఇంకా నిర్ధారించలేదు. హమాస్ అధీనంలో దాదాపు 200 మంది బందీలు ఉన్నట్లు సమాచారం.

క్షిపణులు, డ్రోన్లను కూల్చివేసిన అమెరికా సైన్యం

మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాద సంస్థలు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తున్నాయి. గురువారం ఇజ్రాయెల్ దిశగా దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్లను ఉత్తర ఎర్ర సముద్రంలోని తమ యుద్ధనౌక యూఎస్ఎస్ కార్నీ కూల్చివేసిందని అమెరికా సైన్యం వెల్లడించింది. యెమెన్‌లోని హౌతీ ఉగ్రవాద శక్తులు ఈ ఆయుధాలను ప్రయోగించాయని ఆరోపించింది. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మొదలైన తర్వాత అమెరికా నుంచి జరిగిన తొలి ప్రతిదాడి ఇదే కావడం గమనార్హం.

హమాస్ అగ్రనేత హసన్ యూసఫ్ అరెస్టు

హమాస్ మిలిటెంట్ సంస్థ అధికార ప్రతినిధి హసన్ యూసఫ్‌ను గురువారం వెస్ట్ బ్యాంక్‌లో అరెస్టు చేసినట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో హమాస్‌కు చెందిన 60 మంది కీలక సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేసింది. హమాస్ కోసం హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలపై హసన్ యూసఫ్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించింది.



హసన్ యూసఫ్ పాలస్తీనాలో ప్రభావవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం హవ నాస్ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్ చట్టసభలో సభ్యుడుగా వ్యవహరిస్తున్నాడు. హసన్ యూసఫ్ గతంలో 24 ఏళ్లు జైల్లో ఉన్నాడు. అంతర్జాతీయ మీడియాలో హమాస్ ప్రతినిధిగా ప్రముఖంగా కనిపించేవాడు.



ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన గాజా సిటీలోని భవనాలు



ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడి ఖాన్ యూనిస్‌లోని నాసెర్ ఆస్పత్రికి చేరిన చిన్నారి

ఇజ్రాయెలీలకు వీసా లేకుండా అమెరికా యానం

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం చాలారోజులు కొనసాగే అవకాశం ఉండడంతో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ ప్రజల కోసం వీసా రద్దు పథకాన్ని ప్రకటించింది. దీని ప్రకారం ఇజ్రాయెలీలు వీసాకు దరఖాస్తు చేసుకోకుండానే అమెరికాకు చేరుకొని, 90 రోజులపాటు ఇక్కడ నివసించవచ్చు. ఈ పథకం గురువారం నుంచే అమల్లోకి వచ్చిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకటించింది.

డ్రగ్స్ మత్తులో ఇజ్రాయెల్‌పై మిలిటెంట్ల దాడి!

హమాస్ మిలిటెంట్లు ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. వారు ఆ సమయంలో మాదక ద్రవ్యాల మత్తులో ఉన్నారని 'ద జెరూసలేం పోస్టు' పత్రిక వెల్లడించింది. కాప్టాగాన్ అనే డ్రగ్స్ మాత్రలు తీసుకున్నారని, ఒళ్లు తెలియని స్థితిలో రెచ్చిపోయారని, సాధారణ ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం జరిపిన ఎదురుదాడిలో పలువురు మిలిటెంట్లు మరణించారు. మృతదేహాలను సోదా చేయగా కాప్టాగాన్ డ్రగ్స్ మాత్రలు లభించాయని ఆ పత్రిక వివరించింది. హమాస్ నాయకత్వమే మిలిటెంట్లకు ఈ మాత్రలు ఇచ్చినట్లు తెలిపింది. కాప్టాగాన్‌ను పేదల కొకైన్‌గా పిలుస్తుంటారు. అన్నం దొరకని సందర్భాల్లో ఆకలి వేయకుండా, మత్తులో మునిగి ధైర్యం పొందడం కోసం కాప్టాగాన్ తీసుకుంటూ ఉంటారు.

ఇజ్రాయెల్, ఉక్రెయిన్ విజయం అమెరికాకు రక్ష: బైడెన్

ప్రత్యర్థులతో ప్రస్తుతం సాగిస్తున్న యుద్ధాల్లో ఇజ్రాయెల్, ఉక్రెయిన్ దేశాలు విజయం సాధించాలని కోరుకుంటున్నానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌ల విజయం అమెరికా జాతీయ భద్రతకు చాలా కీలకమని అన్నారు. ఆయన గురువారం రాత్రి శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీసు నుంచి అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. సైనిక సాయం కింద ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌తోపాటు తైవాన్‌కు బిలియన్ల డాలర్లు ఇవ్వాలని, అందుకోసం మనం సిద్ధం కావాలని సూచించారు. నిధుల మంజూరు కోసం కాంగ్రెస్‌ను విజ్ఞప్తి చేశానని, రాబోయే ఏడాది వ్యవధిలో 100 బిలియన్ డాలర్లు కావాలని చెప్పారు. ఇదొక తెలివైన పెట్టుబడి అవుతుందని, దీనివల్ల అమెరికాలో భవిష్యత్తు తరాలకు భద్రమైన జీవితం లభిస్తుందని, అదే మనకు లభించే సత్ఫలితమని స్పష్టం చేశారు.

స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు కావాలి: సౌదీ యువరాజు

1967 నాటి సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాలని సౌదీ అరేబియా యువరాజు, ప్రధానమంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్ అన్నారు. శుక్రవారం జీసీసీ, ఆసియాన్ ఉమ్మడి శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. గాజాలో హింసాకాండ, అమాయక ప్రజల మరణంపై ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ పౌరులపై దాడులను ఖండిస్తున్నామని చెప్పారు.

క్లుప్తంగా...

అవతలి పక్షంతో సంప్రదింపులా?

న్యూఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పరువు నష్టం కేసులో అవతలి పక్షంతో సంప్రదింపులకు దిగినందుకు ఆమె తరఫు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్‌ను ఢిల్లీ హైకోర్టు మందలించింది. దాంతో ఆయన కేసు నుంచి తప్పుకున్నారు. లోక్‌సభలో పారిశ్రామికవేత్త అదానీ గ్రూప్‌పై ప్రశ్నలడిగేందుకు వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా డబ్బులు తీసుకున్నారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే, సుప్రీంకోర్టు లాయర్ జై అనంత్ దేహద్రాయ్ తదితరులు ఆరోపించడం తెలిసిందే. వారిపై ఆమె పరువు నష్టం దావా వేశారు. లాయర్ నారాయణన్ గురువారం తనకు ఫోన్ చేసి, ఆమెపై దాఖలు చేసిన సీబీఐ ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని కోరినట్టు దేహద్రాయ్ హైకోర్టుకు తెలిపారు. దాంతో న్యాయమూర్తి జస్టిస్ సచిన్ దత్తా ఆగ్రహించారు. "ఇది విని నేను నిజంగా షాకయ్యాను. ఇలా మధ్యవర్తిత్వం చేసేందుకు ప్రయత్నిస్తే ఈ కేసులో వాదించేందుకు మీరెలా అర్హులవుతారు?" అని ప్రశ్నించారు. దేహద్రాయ్, మహువా కొంతకాలం పాటు సహజీవనం చేసినట్టు తృణమూల్ వర్గాలు చెబుతుంటాయి. ఆయన తమ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారని, అసభ్యకర మెసేజీలు పంపుతున్నారని, చోరీకి యత్నించారని గత ఆర్నెల్లలో మహువా పలు కేసులు పెట్టారు.

నేడు స్వదేశానికి నవాజ్ షరీఫ్

లాహోర్: పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్(73) దాదాపు నాలుగేళ్ల తర్వాత శనివారం స్వదేశానికి రానున్నారు. లండన్ నుంచి దుబాయ్‌కి, అక్కడి నుంచి సౌదీ అరేబియాలోని జెద్దాకు చేరుకున్నారు. అక్కడి నుంచి చార్టెర్డ్ విమానంలో శనివారం పాకిస్తాన్‌కు చేరుకుంటారు. లాహోర్‌లో శనివారం సాయంత్రం తమ పార్టీ పాకిస్తాన్ ముస్లిం లీగ్ -నవాజ్(పీఎంఎల్–ఎన్) నిర్వహించే బహిరంగ సభలో షరీఫ్ పాల్గొంటారు. అయితే, ఆయన భద్రతకు ముప్పు ఉందన్న నిఘా సమాచారం మేరకు పంజాబ్ పోలీస్ యంత్రాంగం హై అలెర్ట్ ప్రకటించింది.

రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణపై పిల్ కొట్టివేత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. పిల్ వేసిన న్యాయవాది అశోక్ పాండేకు రూ.1 లక్ష జరిమానా విధించింది. రాహుల్ ఎంపీ సభ్యత్వ పునరుద్ధరణ కారణంగా పిటిషనర్ ప్రాథమిక హక్కులకు ఎటువంటి భంగం కలుగలేదని, చట్టప్రక్రియను పిటిషనర్ ఉల్లంఘించారని జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం పేర్కొంది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ పదవీ విరమణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ రిటైరయ్యారు. ఆఖరి పనిదినమైన శుక్రవారం ఆయనకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ..న్యాయవ్యవస్థ కోసం ముఖ్యంగా రాజ్యాంగ సంబంధ అంశాల్లో ఆయన అందించిన సేవలు నిరుపమానమని కొనియాడారు. 1979 నుంచి ఆయనతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదిష్ అగర్వాల్ పాల్గొన్నారు. 2019 సెప్టెంబర్ 23న జస్టిస్ భట్ సుప్రీంకోర్టులో నియమితులై నాలుగేళ్లపాటు సేవలందించారు. పలు చారిత్రక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. 1958లో మైసూరులో జన్మించిన జస్టిస్ భట్ 1982లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు.

కేసుల పరిష్కారం ఆలస్యమైతే

న్యాయవ్యవస్థపై కక్షిదారులకు విశ్వాసం తగ్గుతుంది

న్యూఢిల్లీ: న్యాయ ప్రక్రియ నత్తనడకన సాగితే కక్షిదారులు నిరుత్సాహానికి గురవుతారని సుప్రీంకోర్టు పేర్కొంది. కొన్ని కేసులు 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్న విషయంపై విస్మయం వ్యక్తం చేసింది. పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యూపీల్లో 65 ఏళ్లకు పైగా అపరిష్కృతంగా కేసులుండటాన్ని ప్రస్తావించింది. పెండింగ్ కేసులను త్వరితి గతిన పరిష్కరించాలంటూ ఆయా రాష్ట్రాల హైకోర్టులకు శుక్రవారం 11 మార్గదర్శకాలను జారీ చేసింది.

కాన్సులేట్ సేవలు నిలిపేసిన కెనడా

న్యూఢిల్లీ: ఖలిస్తానీ వేర్పాటువాది హర్‌ప్రీత్‌సింగ్ నిజ్జర్ హత్య విషయమై భారత్, కెనడా మధ్య నెలకొన్న విభేదాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. కెనడాలోని మన దౌత్యవేత్తలను ఆ దేశం బహిష్కరించడం, బదులుగా 41 మంది దౌత్యవేత్తలను దేశం వీడాల్సిందిగా కేంద్రం ఆదేశించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో చండీగఢ్, ముంబై, బెంగళూరుల్లోని కాన్సులేట్లలో ఇన్ పర్సన్ సేవలను నిలిపేయాలని కెనడా నిర్ణయించింది. విదేశాంగ మంత్రి మెలానీ జోలీ గురువారం ప్రకటించారు. 41 మంది దౌత్య సిబ్బందిని వెనక్కు పిలవాల్సి రావడంతో సిబ్బంది కొరత ఏర్పడ్డ కారణంగా ఈ చర్యకు దిగాల్సి వచ్చిందని ఆమె చెప్పడం విశేషం. ప్రస్తుతం 21 మంది కెనడా దౌత్యవేత్తలు, వారి కుటుంబాలు మాత్రమే భారత్‌లో ఉన్నట్టు వివరించారు. భారత్‌లో థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ల ద్వారా కొనసాగుతున్న 10 వీసా దరఖాస్తు కేంద్రాలపై తమ నిర్ణయం ప్రభావం పడబోదని తెలిపారు. ఇంతేకాకుండా, చండీగఢ్, ముంబై, బెంగళూరుల్లోని కాన్సులేట్లలో ఇన్ పర్సన్ సేవలను నిలిపేయడమే గాక, ఆ నగరాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలంటూ కెనడా తాజాగా తమ పౌరులకు అడ్వైజరీ కూడా జారీ చేసింది.

సర్వం సిద్ధం

నేడు గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) శనివారం ఉదయం మొట్టమొదటగా ప్రయోగించనున్న గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ (టీవీ–డీ1) ప్రయోగానికి శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 12.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం శనివారం ఉదయం 8 గంటలకు ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి సింగిల్ స్టేజీతో (ఒకే దశతో) ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. 531.8 సెకన్లకు ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు. టీవీ–డీ1ను 17 కిలోమీటర్లు ఎత్తుకు తీసుకెళ్లి రాకెట్ శిఖరభాగాన అమర్చిన క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టంను మళ్లీ కిందకు తీసుకొచ్చే ప్రక్రియను చేపట్టడం ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. రాకెట్ శిఖరభాగంలో అమర్చిన క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం భూమికి 17 కిలోమీటర్లు దూరంలో అంతరిక్షంలో వదిలిపెట్టిన తరువాత దానికి పైభాగంలో అమర్చిన 10 ప్యారాచూట్ల సాయంతో బంగాళాఖాతంలో దించి సురక్షితంగా తీసుకువచ్చే ప్రక్రియను చేపడుతున్నారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో కోస్టల్ నేవీ సిబ్బంది ఒక ప్రత్యేక బోట్‌లో వేచి ఉండి సముద్రంలో క్రూమాడ్యూల్ పడిన తరువాత దాన్ని సురక్షితంగా తీసుకొస్తారు. భవిష్యత్తులో వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి క్షేమంగా తీసుకువచ్చే ప్రక్రియను పరిశీలించే ప్రయోగం ఇదే కావడం విశేషం.

సఫాయి కార్మికుల కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారమివ్వాలి

ప్రభుత్వ యంత్రాంగానికి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సఫాయి కార్మికులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించింది. అదేవిధంగా, డ్రెయినేజీలను శుభ్రం చేస్తూ శాశ్వత వైకల్యానికి గురయ్యే వారికి కనీసంగా రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని కూడా పేర్కొంది. మాన్యువల్ స్కావెంజింగ్ విధానాన్ని పూర్తిగా లేకుండా చేయాలని జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఒకవేళ సఫాయి కార్మికులు విధుల్లో ఇతర అవకరాలకు గురయిన సందర్భాల్లో రూ.10 లక్షలను పరిహారంగా చెల్లించాలని కూడా ఈ సందర్భంగా జస్టిస్ భట్ పేర్కొన్నారు.

అచ్యుతానందన్‌కు 100 ఏళ్లు



అలప్పుజ: కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ సీఎం వెలిక్కకత్తు శంకర్ అచ్యుతానందన్ శుక్రవారంతో 100 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 2006–11 సంవత్సరాల్లో ఆయన సీఎంగా చేశారు. 1991 నుంచి 2016 దాకా మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు. వీఎస్‌గా ప్రసిద్ధుడైన ఆయన 82 ఏళ్ల వయసులో సీఎం పదవి చేపట్టిన నేతగానూ రికార్డు సృష్టించారు. స్ట్రోక్ నేపథ్యంలో ఐదేళ్లుగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. చివరికి 2016 ఎన్నికల్లో కూడా కేరళలో వామపక్ష కూటమి వీఎస్‌నే ముందు పెట్టుకుని ప్రచారం చేసింది. కాంగ్రెస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అభిమానులు ఆయన్ను ఫిడెల్ క్యాస్ట్రో ఆఫ్ కేరళ అని పిలుచుకుంటారు. అలప్పుజ జిల్లా పున్నప్ర గ్రామంలో 1923లో జన్మించిన వీఎస్ 11 ఏళ్లప్పుడే కన్నవారిని పోగొట్టుకున్నారు. మరుసటేడే స్కూలు మానేసి అన్న టైలరింగ్ షాపులో పనికి కుదురుకున్నారు. 15 ఏళ్ల వయసులో కాంగ్రెస్‌లో చేరారు. రెండేళ్ల తర్వాత సీపీఐలోకి మారి పార్టీలో చకచకా ఎదిగారు. 1964లో సీపీఐ నుంచి బయటికొచ్చి సీపీఎంను ఏర్పాటు చేసిన 32 మంది నేతల్లో వీఎస్ ఒకరు. పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు వీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోదీ

'నమో భారత్'కు ప్రధాని మోదీ పచ్చజెండా

సాహిబాబాద్: దేశంలో మొట్టమొదటి నమో భారత్ రైలు(ర్యాపిడ్ రైలు సర్వీసు)కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పచ్చజెండా ఊపారు. ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ మార్గంలో నిర్మిస్తున్న రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్)లో 17 కిలోమీటర్ల మేర పూర్తయ్యింది. ఈ 17 కిలోమీటర్ల కారిడార్‌తోపాటు ఇదే మార్గంలో 'నమో భారత్' రైలును మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ నుంచి దుహాయి డిపో వరకు ఆయన నమో భారత్ రైలులో ప్రయాణించారు. రైలులో పాఠశాల విద్యార్థులు, రైల్వే సిబ్బందితో మాట్లాడారు. ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ ఆర్ఆర్‌టీఎస్ మొత్తం పొడవు 82.15 కిలోమీటర్లు. మిగిలిన మార్గం మరో ఏడాదిన్నరలో పూర్తవుతుందని, దాన్ని తానే ప్రారంభిస్తానని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌తోపాటు హరియాణా, రాజస్తాన్‌లో నగరాలు, పట్టణాలను అనుసంధానించేలా మరికొన్ని నమో భారత్ ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈస్ట్–వెస్ట్ కారిడార్, బెంగళూరు మెట్రో రైలును కూడా ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు.

గాజా కింద మరో గాజా!

గాజాస్ట్రిప్‌లో శత్రుదుర్భేద్య సొరంగాలు • హమాస్ మిలిటెంట్ల తిరుగులేని అస్త్రాలు

- వాటిని కనిపెట్టడం అంత ఈజీ కాదు
- ఇజ్రాయెల్ ఆర్మీకి తీవ్ర ప్రతిఘటన తప్పదు
- మిలటరీ నిపుణుల హెచ్చరికలు

సరిహద్దులు దాటి మెరుపు దాడులతో భయోత్పాతం సృష్టించిన హమాస్ పనిపట్టే లక్ష్యంతో ఇజ్రాయెల్ ఆర్మీ దూకుడుగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతానికి గాజాస్ట్రిప్‌పై భారీ వైమానిక దాడులతో వందలాదిగా భవనాలను ఇజ్రాయెల్ ఆర్మీ నేలమట్టం చేస్తూ పోతోంది. సరిహద్దుల్లో యుద్ధ ట్యాంకులను మోహరించింది. దాని దృష్టంతా ఇప్పుడు హమాస్ శ్రేణులపైనే ఉంది. ఇజ్రాయెల్ ఆర్మీ అత్యాధునిక సాంకేతికత, ఆయుధ బలంతో హమాస్ ఏమాత్రం సరితూగదు. అయితే, గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ ఆర్మీ పని అనుకున్నంత సులువు కాదన్నది నిపుణుల మాట. ఏళ్లపాటు శ్రమించి ఏర్పాటు చేసుకున్న రహస్య భూగర్భ సొరంగాల విస్తారమైన నెట్‌వర్క్ హమాస్‌కు పెట్టని కోటగా మారింది. గత వారం నరమేధం సృష్టించిన హమాస్ మిలిటెంట్లు సరిహద్దులు దాటేందుకు సముద్ర, భూ, ఆకాశ మార్గాలతోపాటు ఈ సొరంగమార్గాలను కూడా వాడుకున్నారనే అనుమానాలున్నాయి. శత్రుదుర్భేద్యమైన టన్నెల్ నెట్ వర్క్ ఎలా, ఎక్కడుందన్నది ఇజ్రాయెల్ ఆర్మీకి అంతుచిక్కడం లేదు. ఈ టన్నెళ్లలోనే హమాస్ ఆయుధ సామగ్రి, నెట్‌వర్క్ అంతా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ బందీలను అండర్‌గ్రౌండ్‌లోనే దాచినట్లు ఆర్మీ అంటోంది. ఇజ్రాయెల్ 2014 నుంచి గాజా స్ట్రిప్‌తో ఉన్న 60 కిలోమీటర్ల సరిహద్దుల్లో భూగర్భంలో బారియర్లను ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ.7,500 కోట్లకు పైగా ఖర్చు చేసింది. సరిహద్దులకు ఆవలి వైపు ఏర్పాటయ్యే సొరంగాలను సైతం గుర్తించేందుకు ఎల్బిట్ సిస్టమ్స్, రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ రెండు సంస్థలే ఇజ్రాయెల్‌కు క్షిపణి దాడులను అడ్డుకునే ఐరన్ డోమ్‌ను సమకూర్చాయి. ఐరన్‌వాల్, ఐరన్ స్పైడ్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ఇవి సాంకేతికతలను అభివృద్ధి పరిచాయి. అయితే, అవేవీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. టన్నెళ్ల మధ్య లింకులను అవి కనిపెట్టలేకపోయాయి. 'గాజా స్ట్రిప్‌లో రెండు లేయర్లున్నాయి. ఒకటి పౌరులది కాగా, రెండోది హమాస్‌ది. హమాస్ నిర్మించుకున్న ఆ రెండో లేయర్ ఎక్కడుందో కనిపెట్టేందుకు మేం ప్రయత్నిస్తున్నాం' అని ఇజ్రాయెల్ రక్షణ శాఖ ప్రతినిధి జొనాథన్ కొన్రికస్ చెప్పారు. అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం అంత సులువు కాదు. గతంలోనూ ఇజ్రాయెల్ అనేక మార్లు ప్రయత్నించి భంగపడింది. 2021లో గాజాపై భారీ చేపట్టిన బాంబు దాడులతో 100 కిలోమీటర్ల పరిధిలోని టన్నెళ్లను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే, తమకు 500 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్ ఉన్నట్లు హమాస్ ఆ తర్వాత ప్రకటించుకోవడం గమనార్హం.

భూగర్భ మార్గాలు ప్రమాదకరమా?

సాంకేతికత ఎంతగా వృద్ధి చెందినప్పటికీ భూతల పోరాటంలో ఆధిపత్యం సాధించిన వారిని అక్షరాలా అణగదొక్కేందుకు టన్నెలింగ్ అత్యంత ప్రభావ వంతమైన మార్గంగా మారిపోయిందని స్కాట్ సవిట్జ్ అనే మిలటరీ నిపుణుడు అంటున్నారు. సొరంగాలు ఉన్నాయా, ఉంటే ఎన్ని ఉన్నాయి? అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వాటిని నిర్మించిన వారికే తప్ప ప్రత్యర్థికి తెలిసే అవకా శాలు చాలా తక్కువని ఆయన చెబుతు న్నారు. సైనిక పరమైన నష్టాన్ని తగ్గించేందుకు రోబోట్‌లను పంపి సంక్లిష్టమైన సొరంగాలను కనిపెట్టొచ్చు. అయితే, లోపల జాగా తక్కువగా ఉండటం, బూబీ ట్రాప్‌లు, ఇతర ఆత్మరక్షణ ఏర్పాట్లను మిలిటెంట్లు ఏర్పాట్లు చేసుకొని ఉండే ఉంటారు. భూగర్భ టన్నెళ్ల వాతావరణం వారికే తప్ప ఇతరులకు తెలిసే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బలగాలు అందులోకి ప్రవేశించి తీవ్ర ప్రతికూలతను ఎదుర్కోవాల్సి రావచ్చు' అని సవిట్జ్ హెచ్చరించారు.



ఎన్నో ఏళ్లుగా టన్నెళ్లను ఉపయోగించుకుంటున్న హమాస్

'అత్యంత జనసాంద్రత కలిగిన గాజాలో హమాస్ ఎన్నో ఏళ్లుగా టన్నెళ్లను ఉపయోగించుకుంటోంది. ఆయుధాలు, కమాండ్ వ్యవస్థలు, ఫైటర్లను వాటిలోనే దాచిపెడుతోంది. వాటిలోకి వెంటిలేషన్ మార్గాలు, విద్యుత్ తదితర సౌకర్యాలను సైతం సమకూర్చుకుంది. కొన్ని టన్నెళ్లయితే 35 మీటర్ల లోతులో కూడా ఉన్నాయి. రైల్ రోడ్ మార్గాలు, కమ్యూనికేషన్ గదులూ ఉన్నాయి. వాటి ప్రవేశ మార్గాలు ఎక్కువగా నివాస భవనాలు, కార్యాలయాల్లోనే ఉన్నాయి' అని నిపుణులు అంటున్నారు. మొదట్లో ఈ సొరంగాలను ఈజిప్టు నుంచి దొంగచాటుగా ఆయుధాలు, సరుకులను తరలించేందుకు వాడారు. సరిహద్దుల అవతల దాడులు జరిపేందుకు సైతం వీటిని ఉపయోగించుకున్నారు. 2006లో గిలాడ్ షలిట్ అనే ఇజ్రాయెల్ జవానును మిలిటెంట్లు సొరంగం ద్వారా దాడి చేసి, ఎత్తుకుపోయారు. అయిదేళ్ల తర్వాత వెయ్యి మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేశాక అతడిని వదిలిపెట్టారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

జగనన్న ఆరోగ్య సురక్ష





కృష్ణాజిల్లా కంకిపాడు మండలం, కంకిపాడు 3 సచివాలయంలో చిన్నారికి కంటి పరీక్షలు



తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం సచివాలయం వద్ద వివరాలు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



తూర్పుగోదావరి జిల్లా, బుర్రిలంక సచివాలయం-3లో వైద్య పరీక్ష చేయించుకుంటున్న వృద్ధుడు



విజయనగరం జిల్లా తెర్లాంమండలం విజయరాంపురంలో వైద్యపరీక్షలకు వచ్చిన ప్రజలు

జగనన్న ఆరోగ్య సురక్ష	16వ రోజు
నిర్వహించిన మొత్తం శిబిరాలు	10,593
వైద్య సేవలు పొందిన ప్రజలు	43,80,692
నిర్వహించిన వైద్య పరీక్షలు	6,14,59,229
మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రెఫర్ చేసినవారి సంఖ్య	71,179



శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, చిలకపాడు గ్రామంలో షుగర్ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



అనంతపురం జిల్లా కణేకల్లు మండలం జక్కలవడికిలో వైద్యసేవలు పొందుతున్న ప్రజలు



ఒంగోలులోని గొడుగుపాలెంలో వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు



పల్నాడు జిల్లా చినగార్లపాడులో ప్రాథమిక ఆరోగ్య పరీక్షల ఫలితాలను సురక్ష కార్డులో నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం గుమ్మపాడు సచివాలయం పరిధిలో మందులు తీసుకుంటున్న ప్రజలు



విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం చిట్టివలస శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాలలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్

విజయవాడలో నేడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

- అమరులైన పోలీసులకు నివాళులర్పించనున్న సీఎం జగన్
- 22 నుంచి 31 వరకు విజయవాడలో ఎగ్జిబిషన్

సాక్షి, అమరావతి: పోలీస్ అమరవీరుల సంస్మరణదినం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించనున్నారు. సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులైన పోలీసులకు నివాళులర్పించనున్నారు. ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణదినం దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ శాఖ వారం రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఆదివారం నుంచి 31 వరకు విజయవాడలో 'ఓపెన్ హౌస్' పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహించనుంది. అక్టోబర్ 24 నుంచి 27వరకు పోలీసు ఉద్యోగుల పిల్లలకు వ్యాస రచన, వకృత్వ పోటీలు, 28న జిల్లా, రాష్ట్ర పోలీస్ కార్యాలయాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు.

పోలీసుల సంక్షేమానికి పెద్దపీట

పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వారి వైద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ..ఆరోగ్య భద్రత పథకాన్ని అమలు చేస్తోంది. ఏపీతోపాటు హైదరాబాద్‌లో గుర్తించిన 283 ఆసుపత్రుల ద్వారా చికిత్స పొందే అవకాశాన్ని కల్పించింది. గతేడాదిలో 11,486 మంది పోలీసు కుటుంబాలు నగదు రహిత విధానంలో రూ.42.40 కోట్ల విలువైన వైద్య సేవలను పొందాయి. పోలీస్ శాఖ భద్రతా పథకం ద్వారా పోలీసులకు రుణాలు అందిస్తోంది. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణ రుణాలు రూ.98.85 కోట్లు, ఉన్నత చదువుల కోసం రూ.11.66 కోట్లు, వివాహ రుణాలు రూ.3.95 కోట్లు, వ్యక్తిగత రుణాలు రూ.99.20 కోట్లు మంజూరు చేసింది. పోలీస్ ప్రమాద బీమా పథకం కోసం ఎస్‌బీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఎస్‌బీఐ ఖాతా ఉన్నవారికి రూ.40 లక్షలు, యాక్సిస్ ఖాతా ఉన్నవారికి రూ.60 లక్షలు, హెచ్‌డీఎఫ్‌సీ ఖాతా ఉన్నవారికి రూ.70 లక్షలు బీమా పరిహారం కోసం ఒప్పందాలు చేసుకుంది. బీమా పరిహార మొత్తాన్ని రూ.85 లక్షలకు పెంచేందుకు ఆయా బ్యాంకులతో పోలీస్ శాఖ సంప్రదింపులు జరుపుతోంది. వాటితోపాటు సాధారణ మృతికి రూ.5 లక్షలు పరిహారం అందిస్తోంది. సర్వీస్‌లో ఉంటూ చనిపోయిన పోలీసుల కుటుంబాల్లో అర్హులకు కారుణ్య నియామకం కింద పోస్టింగులు కల్పిస్తోంది. గతేడాదిలో 244 మంది పోలీసులు చనిపోగా వారిలో 186 కుటుంబాల నుంచి కారుణ్య నియామకాల కోసం దరఖాస్తులు వచ్చాయి. వాటిలో అర్హులైన 436 మందికి ఉద్యోగాలు కల్పించింది. మిగిలిన దరఖాస్తులు పలు దశల్లో ఉన్నాయి. వారికి కూడా త్వరలోనే ఉద్యోగాలు కల్పించనున్నారు.

నేడు విజయవాడలో ముఖ్యమంత్రి పర్యటన

సీఎం జగన్ శనివారం విజయవాడలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు ఆయన ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంకు చేరుకుని పోలీస్ అమరవీరుల సంస్మరణదినం కార్యక్రమంలో పాల్గొంటారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. అనంతరం ప్రసంగించి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఉదయం 10.20 గంటలకు రాజ్‌భవన్‌కు వెళ్లి అక్కడ గవర్నర్‌ను కలిసిన అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రానికి వెళతారు. అక్కడ ఏపీ హైకోర్టు నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

'మార్గదర్శి'పై పోలీసుల అప్పీళ్లను కొట్టేసిన హైకోర్టు ధర్మాసనం

సింగిల్ జడ్జి ఉత్తర్వులకు సమర్థన

సాక్షి, అమరావతి: మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీరాల, విశాఖపట్నం, సీతంపేట బ్రాంచీల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తూ పోలీసులు జారీ చేసిన నోటీసుల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం సమర్థించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ పోలీసులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఏవీ రవీంద్రబాబు ధర్మాసనం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. తాము మార్గదర్శి చిట్ గ్రూపుల్లో చందాదారు కాకపోయినప్పటికీ, తమ సంతకాలను ఫోర్జరీ చేసి చందాదారులుగా చూపారని, దీనివల్ల తమకు భవిష్యత్తులో సమస్యలు ఎదురవుతాయని, ఇలా చేసినందుకు మార్గదర్శిపై చర్యలు తీసుకోవాలంటూ కొందరు చందాదారులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. అలాగే చీటీ పాట పాడుకున్నా తమకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదంటూ మరో చందాదారు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. చీరాల, విశాఖపట్నం, విశాఖలోని సీతంపేట బ్రాంచీలకు చెందిన బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బు నేరానికి సంబంధించినదని దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆ బ్రాంచీలకు చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలంటూ బ్యాంకులకు నోటీసులిచ్చారు. బ్యాంకు అధికారులు ఆ ఖాతాలను స్తంభింపజేశారు. పోలీసుల నోటీసులను సవాలు చేస్తూ మార్గదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. పోలీసులు జారీ చేసిన నోటీసుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ పోలీసులు ధర్మాసనం ముందు అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై జస్టిస్ దుర్గాప్రసాదరావు ధర్మాసనం విచారణ జరిపింది.

పవన్.. నీ పిల్లలు ఏ మీడియంలో చదువుతున్నారు?

జన్ జన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సుదర్శన్

సాక్షి, అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఐదుగురు పిల్లలు చదువుతున్నది తెలుగు మీడియంలోనా, ఇంగ్లిష్ మీడియంలోనా ప్రజలకు చెప్పాలని జన్ జన్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మామిడి సుదర్శన్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటర్ తప్పిన పవన్‌కు టోఫెల్, జీఆర్ఈ పరీక్షలు అంటే ఏంటో తెలుసా అని నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియంతో పాటు టోఫెల్ శిక్షణ ఇవ్వడాన్ని పవన్ ఎందుకు వ్యతిరేకిస్తున్నావని ప్రశ్నించారు. తెలుగు భాష పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద పిల్లలు ఇంగ్లిష్ మీడియం, కంప్యూటర్ విద్య, విదేశీ విద్య వైపు వెళుతున్నారని.. దానిని ఆపే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు చదవడం మాని నిజాలు తెలుసుకునే ప్రయత్నం చెయాలన్నారు.

అక్రమ బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం

జప్తు చేసిన విజయవాడ కస్టమ్స్ అధికారులు

సాక్షి, అమరావతి/పాత గుంటూరు: విజయవాడ కస్టమ్స్ (ప్రివెన్షన్) కమిషరేట్ అధికారులు ఇప్పటి వరకూ రూ.55.34లక్షల విలువైన అక్రమ బంగారం, రూ.16.63లక్షల విదేశీ కరెన్సీ జప్తు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు విజయవాడ నుంచి నెల్లూరు వెళ్తున్న ఓ బస్సులో గుంటూరు జిల్లా, కాజా టోల్‌ప్లాజా వద్ద కస్టమ్స్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించి ఓ వ్యక్తి వద్ద రూ.13.10లక్షల విలువైన విదేశీ కరెన్సీ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విచారణ చేయగా చెన్నైలో అక్రమ బంగారం కొనుగోలు చేసేందుకు వెళుతున్నట్టు వెల్లడైంది. అతని సమాచారం మేరకు పశ్చిమగోదావరిజిల్లా నరసాపురంలో ఓ నగల వ్యాపారి నివాసంలో గురువారం తనిఖీలు నిర్వహించి రూ.55.34లక్షల విలువైన అక్రమ బంగారం, రూ.3.53లక్షల విలువైన విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారం అంతా దుబాయ్, శ్రీలంక నుంచి అక్రమంగా తీసుకొచ్చినట్టు విచారణలో వెల్లడైంది. కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు రూ.40కోట్ల విలువైన 70 కేజీల అక్రమ బంగారాన్ని జప్తు చేసిందని కమిషనర్ సాధు నర్సింహారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పుష్పక విమానంలో పురుషోత్తముడు


పుష్పక విమానంలో విహరిస్తున్న స్వామివారు

తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గోవర్ధనగిరిధారి అయిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని అలంకారంలో శ్రీమలయప్పస్వామి వారు పుష్పక విమానంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం శ్రీరామచంద్రుని రూపంలో మలయప్ప స్వామి తన భక్తశిఖామణి హనుమంతుని వాహనంగా మలుచుకుని ఊరేగుతూ దర్శనమిచ్చారు. ధనుర్బాణాలు చేతపట్టిన శ్రీరామచంద్రుడిని ఆంజనేయుడు తన భుజంపై ఉంచుకుని ఆలయ పురవీధుల్లో అశేష భక్త జనులకు కనువిందు చేశారు. రాత్రి గజ వాహనంపై శ్రీనివాసుడు ఊరేగుతూ భక్తులకు సాక్షాత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పాల్గొన్నారు. కాగా, గురువారం రాత్రి శ్రీవారి గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి తెలిపారు.


సరస్వతీదేవిగా దుర్గమ్మ కటాక్షం



దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో ప్రధానమైన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దుర్గమ్మ శుక్రవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. లక్షలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ)

కాత్యాయనీదేవిగా శ్రీశైల భ్రమరాంబ



శ్రీశైల మహాక్షేత్రంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం భ్రమరాంబాదేవి కాత్యాయనీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి హంస వాహనంపై ఆశీనులయ్యారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

–శ్రీశైలం టెంపుల్

సరస్వతీదేవిగా రాజశ్యామల



విశాఖ శ్రీశారదా పీఠంలో శుక్రవారం రాజశ్యామలఅమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠంలో భారీ ఎత్తున సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. –పెందుర్తి

తీర భద్రతలో 'ప్రస్థాన్' అదుర్స్

విజయవంతంగా ఆఫ్ షోర్ డెవలప్‌మెంట్ ఏరియా సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్

సాక్షి, విశాఖపట్నం: సముద్ర తీరంలో భద్రత మరింత బలోపేతం చేసేందుకు భారత నౌకాదళం రెండు రోజుల పాటు 'ఆఫ్ షోర్ డెవలప్‌మెంట్ ఏరియా సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్'ను విజయవంతంగా నిర్వహించింది. శుక్ర, శనివారాల్లో ఇచ్ఛాపురం నుంచి కాకినాడ వరకూ తీర భద్రత కార్యక్రమాన్ని 'ప్రస్థాన్' పేరుతో చేపట్టింది.తూర్పు నౌకాదళం నేవల్ ఆఫీసర్ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో జరిగిన ఎక్సర్‌సైజ్‌ను కాకినాడలోని ఓఎన్జీసీ రిగ్‌షిప్ ప్లాటినం ఎక్స్‌ప్లోరర్, ఆర్‌జీ ఫిక్స్‌డ్ ఆయిల్ ప్లాట్ ఫాం ఆఫ్ వేదాంత లిమిటెడ్ సంస్థల కార్యకలాపాలపై శత్రువుల కన్ను పడకుండా సముద్రజలాల్లో నిశిత పరిశీలన అంశంపై నిర్వహించారు. అనంతరం వుయ్ ప్రొటెస్ట్ పేరుతో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో ఏపీ తీరం వెంబడి ఐసీజీ కనక్‌లతాబారువా షిప్‌తో పహారా కాశారు. ఉగ్రవాదుల దాడులు, బాంబ్ స్కేర్, మేజర్ ఫైర్, గ్యాస్ లీక్, ఆయిల్ స్పిల్, పేలుడు తదితర సమయాల్లో ఎలా వ్యవహరించాలన్న అంశాలపై భారత నౌకాదళ బృందాలతో పాటుగా కోస్ట్‌గార్డ్, ఆయిల్ ఆపరేటర్లు, పోర్టు అథారిటీలు, రాష్ట్ర మత్స్యశాఖ, మెరైన్ పోలీసుల బృందాలు విన్యాసాల్లో పాల్గొన్నాయి. భారత నౌకాదళానికి చెందిన ఐఎన్‌ఎస్ కోరా, ఐఎన్‌ఎస్ తిహాయు, నాలుగు తక్షణ సహాయ నౌకలు, మెరైన్ కమాండోలు, ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ బృందాలు, హెలికాప్టర్లు ఇందులో భాగస్వామ్యమయ్యాయి.

ఆసియా క్రీడల్లో సత్తా చాటారు

- పతకాల విజేతలకు సీఎం జగన్ అభినందనలు
- క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా
- బకాయిలతో కలిపి రూ.4.29 కోట్లు ప్రోత్సాహకాలు విడుదల
- క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసిన కోనేరు హంపి, జ్యోతి, అనూష

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన కోనేరు హంపి (చెస్), జ్యోతి యర్రాజీ (అథ్లెట్), బి.అనూష (క్రికెట్) శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ప్రపంచ క్రీడా వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతూ రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తెచ్చారని సీఎం జగన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తాము గెలుచుకున్న పతకాలను సీఎంకు చూపించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు.

ఏపీకి 11 పతకాలు..

ఆసియా క్రీడల్లో మన దేశం తొలిసారిగా 107 పతకాలను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 మంది క్రీడాకారులు దేశం తరఫున వివిధ క్రీడాంశాల్లో ప్రాతినిధ్యం వహించారు. వీరిలో ఎనిమిది మంది క్రీడాకారులు 11 పతకాలను (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు. రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీ ప్రకారం ఆసియా క్రీడల్లో పతకాల విజేతలకు ప్రభుత్వం రూ.2.70 కోట్ల నగదు ప్రోత్సాహకాలను విడుదల చేసింది. వీటితో పాటు గతంలోని ప్రోత్సాహక బకాయిలతో కలిపి మొత్తం రూ.4.29 కోట్లు క్రీడాకారుల ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఎండీ హెచ్.ఎం.ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన జ్యోతి యర్రాజీ, హంపి, బి.అనూషలతో సీఎం జగన్. చిత్రంలో మంత్రి రోజా

ఆసియా క్రీడల్లో విజేతలకు నగదు ప్రోత్సాహకాలు ఇలా..

పేరు	క్రీడ	నగదు ప్రోత్సాహకం
మైనేని సాకేత్ సాయి(విశాఖపట్నం)	టెన్నిస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
వెన్నం జ్యోతి సురేఖ (ఎన్టీఆర్ జిల్లా)	ఆర్చరీలో 3 గోల్డ్ మెడల్స్	రూ. 90 లక్షలు
కిడాంబి శ్రీకాంత్ (గుంటూరు)	బాడ్మింటన్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
ఆర్. సాత్విక్ సాయిరాజ్ (రాజమహేంద్రవరం)	బాడ్మింటన్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్	రూ. 50 లక్షలు
యర్రాజీ జ్యోతి (విశాఖపట్నం)	అథ్లెటిక్స్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బొమ్మదేవర ధీరజ్	ఆర్చరీలో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
కోనేరు హంపి (ఎన్టీఆర్ జిల్లా)	చెస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బి.అనూష (అనంతపురం)	క్రికెట్‌లో గోల్డ్ మెడల్	రూ. 30 లక్షలు

బంగాళాఖాతంలో అల్పపీడనం

సాక్షి, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ అల్పపీడనం వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం (22) నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. అనంతరం మూడు రోజులు ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తూ పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్తుందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. సముద్రం అలజడిగా ఉంటుందని, రానున్న మూడు రోజులు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది. మరోవైపు రానున్న రెండు రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఈ రుతుపవనాల ఆగమనానికి సంకేతంగా భావించే తూర్పు, ఈశాన్య గాలులు రాష్ట్రంపైకి బలంగా వీస్తున్నాయి. సాధారణంగా అక్టోబర్ 18 – 22 తేదీల మధ్య ఈశాన్య రుతుపవనాలు తమిళనాడులో ప్రవేశిస్తాయి. ఆ వెంటనే దక్షిణ కోస్తాంధ్రలోనూ ప్రభావం చూపుతాయి. దీంతో అక్కడ వర్షాలు ప్రారంభమవుతాయి. అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఈశాన్య రుతుపవనాల ప్రారంభ దశ బలహీనంగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. ఫలితంగా వీటి ప్రవేశ సమయంలో రాష్ట్రంలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలే తప్ప భారీ వర్షాలకు ఆస్కారం ఉండదని వివరించింది.

ప్రజలు ఛీకొట్టిన వారిని 'ఏపీ నీడ్స్' అంటారా?: రోజా

సాక్షి, అమరావతి: సొంత నియోజకవర్గం కుప్పం ప్రజలే ఛీకొట్టిన వ్యక్తిని, స్కిల్ స్కాంలో దొరికి, ప్రస్తుతం రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబును ఎవరైనా ఏపీ నీడ్స్ చంద్రబాబు అంటారా? అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. చంద్రబాబు అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు లేదని, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగనే రాష్ట్రానికి అవసరమని శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. "ఈ రాష్ట్రంలో లేని రామోజీ రావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడులకు, వందలాది టీడీపీ దోపిడీదారులకు, ఆ దోచుకున్న సొమ్ములతో వేరే రాష్ట్రాల్లో, వేరే దేశాల్లో విలాసవంతమైన జీవితాలు గడుపుతున్న ఆయన బంధువులకు చంద్రబాబు కావాలేమో తప్ప.. ఏపీ ప్రజలకు, ఇక్కడి పేద, మధ్యతరగతి వర్గాలకు చంద్రబాబు బంధువూ కారు ఆత్మ బంధువూ కారు. వారికి కావాల్సింది చంద్రబాబు 40 ఏళ్లుగా చేసిన అన్యాయాలను సరిదిద్దే సీఎం జగన్ మాత్రమే" అని ఆమె స్పష్టం చేశారు. మళ్లీ పొరపాటున అధికారం ఇస్తే చంద్రబాబు, పవన్ దోచుకుంటారని, అధికారం లేకపోతే రాష్ట్రంలో మంటలు పెడతారని, ఇది వారి తత్త్వమని రోజా మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబ సభ్యులు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రానికి వలసపక్షులన్నారు. రాబోయే రోజులు చాలా కీలకమైనవని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉత్తరాంధ్రపై రామోజీ ఉన్మాదం..


ఆ ప్రాంత అభివృద్ధి అంటే ఈనాడుకు నిద్రపట్టట్లేదు

- రుషికొండపై వాస్తవాలు వక్రీకరిస్తూ పెడబొబ్బలు
- ప్రగతిని అడ్డుకోవడంలో ముఖ్యమంత్రి లక్ష్యంగా దిగజారుడు రాతలు
- రుషికొండపై ప్రభుత్వం శాశ్వత భవనాలు నిర్మిస్తుంటే తాత్కాలిక సచివాలయంతో పోలిక
- గతంలో ఈ ప్రాంతంలోనే ఎంవీఎస్ మూర్తి కబ్జాచేస్తే కన్నెత్తి చూడని ఈనాడు
- ప్రస్తుత ప్రభుత్వం ఆక్రమణలు తొలగిస్తుంటే మాత్రం గగ్గోలు
- రుషికొండ దగ్గర 2019కి ముందే హెలీప్యాడ్, కొండచుట్టూ రోడ్డు
- ఇక్కడున్న భవనాలన్నీ ప్రభుత్వ భవనాలే
- ప్రభుత్వ భవనాల్లో ఎక్కడైనా సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటుచేసుకోవచ్చు
- ఇది రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కు
- కానీ, గుండెలు బాదుకుంటూ ఈనాడు క్షుద్ర రాతలు

టూరిజం పునర్నిర్మాణ ప్రాజెక్టు ఇలా..

	ఎకరాలు
రుషికొండలో ఏపీటీడీసీకి ఉన్న భూమి :	61
ప్రతిపాదిత టూరిజం పునర్నిర్మాణ ప్రాజెక్టు :	9.88
నిర్మించ తలపెట్టిన బ్లాకులు :	7
నిర్మాణాలు చేసినవి :	4
వాస్తవంగా వినియోగించిన భూమి :	1.84

ఇది రుషికొండ మొత్తం విస్తీర్ణంలో 3 శాతం

2019 ముందు వరకు రుషికొండ చుట్టూ ఉన్న రోడ్డు


సాక్షి, అమరావతి: టీడీపీ ప్రజాదరణ కోల్పోయింది.. చంద్రబాబు అరెస్టయినప్పటి నుంచి ఆ పార్టీ పరిస్థితి నానాటికీ పాతాళానికి పడిపోతోంది.. సానుభూతి పవనాలు ఎక్కడా లేవు.. పైగా అరెస్టును నిరసిస్తూ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు మైలేజీ ఇవ్వలేకపోయాయి.. ఎన్ని జాకీలు పెట్టినా ఫలితం శూన్యం. దీంతో పచ్చగ్యాంగ్‌కు పిచ్చెక్కిపోతోంది. ఒకటే మార్గం కనిపిస్తోంది.. అదీ పదేళ్లకు పైగా చేస్తున్నదే.. ఎప్పటిలాగే జగన్‌ను టార్గెట్ చేయడం.. ప్రభుత్వాన్ని అభాసుపాల్జేయడం. ఇంకేముంది.. రుషికొండపై జనం సొమ్ముతో జగన్ సోకులు అంటూ శుక్రవారం ఈనాడు తన పైశాచిక ఆనందాన్ని మరోసారి ప్రదర్శించి విశాఖపై తన అక్కసుకు అంతులేదని చాటుకుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామంటే ప్రభుత్వంపై తెగ విషం చిమ్ముతోంది. ప్రగతిని అడ్డుకోవడంలో ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుని దిగజారుడు రాతలు రాస్తోంది. చంద్రబాబు హయాంలో అడ్డగోలుగా కబ్జాలు చేస్తే కన్నెత్తి చూడని, పెన్నెత్తి రాయని రామోజీ.. ఇప్పుడు ఉన్మాదంతో వెర్రెక్కిపోతున్నారు.

బోడిగుండు రాతలు..

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో ఈనాడుకు కంటిమీద నిద్ర కరువైంది. అందుకే తన మార్కు వక్రీకరణ రాగం అందుకుంది. రుషికొండ బోడిగుండయ్యిందంటూ అనుమతుల విషయంలో అసత్య ప్రచారం చేసింది. కానీ, ప్రభుత్వం రుషికొండపై నిర్మాణాలు చేస్తున్న విస్తీర్ణం, వాటికున్న అనుమతులు అంకెలతో సహా చెప్పేసరికి దిమ్మతిరిగింది. అయితే.. ఎన్నడూ నిజాలను అంగీకరించని ఈనాడు.. నిస్సిగ్గుగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలకు పదును పెడుతూనే ఉంది. ఇంతలో సీఎం జగన్ విశాఖ కేంద్రంగా సమీక్షలు, సమావేశాలు చేయాల్సి ఉండటంతో, అక్కడ విడిది చేసేందుకు ముఖ్యమంత్రికి, అధికారులకు, ఇతర ప్రభుత్వ శాఖలకు అవసరమైన వసతి సదుపాయాలను గుర్తించేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ ప్రభుత్వ భవనాలను గుర్తించే పనిలో ఉంది. ఇందులో భాగంగానే సీఎం క్యాంపు కార్యాలయం కోసం సరైన భవనాలను అన్వేషిస్తూ రుషికొండపై నిర్మాణాలను కూడా పరిశీలిస్తోంది. వాస్తవానికి అవి రిసార్టుల కోసం నిర్మించినవి కావడం, వాటిని సీఎం క్యాంపు కార్యాలయంగా ఉపయోగించాల్సి వస్తే కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. అయితే.. ఇప్పటివరకూ దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదు. కానీ, రుషికొండలో నిర్మిస్తున్న భవనాలు సీఎం క్యాంపు కార్యాలయం కోసమేనంటూ గుండెలు బాదుకుంటోంది.

రుషికొండపై శాశ్వత భవనాల నిర్మాణం..

ఇక రుషికొండపై నిర్మిస్తున్నవి ప్రభుత్వ భవనాలే. అవి కూడా శాశ్వత భవనాలు. వాటిని టూరిజం ప్రాజెక్టులో భాగంగా పునర్నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది. దాదాపు ఈ భవనాలు ఇప్పుడు పూర్తి కావొచ్చాయి. కానీ, వాటిని ప్రైవేటు భవనాలుగా, ప్రైవేటు వ్యక్తుల కోసం ఉచితంగా నిర్మిస్తున్నట్లు.. వేరెవరికో దోచిపెడుతున్నట్లుగా ఈనాడు రంకెలేస్తోంది. అవి ఎప్పటికీ ప్రభుత్వ భవనాలే అన్న విషయాన్ని దాచేందుకు నానా పాట్లు పడుతోంది. అందుకే రుషికొండలో నిర్మిస్తున్న భవనాలు సీఎం క్యాంపు కార్యాలయం కోసమేనని, వాటిని వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ భవనాల ఖర్చుతో పోల్చి బొక్కబోర్లా పడింది. నిజానికి.. గత టీడీపీ ప్రభుత్వం తాత్కాలిక సచివాలయం నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.6,070 మాత్రమే ఖర్చయిందంటూ దోపిడీని తక్కువ చేసి చూపించింది. వాస్తవంగా అక్కడ చ.అ.కు అయిన ఖర్చు రూ.9,166. ఆ తర్వాత కూడా మరికొంత అదనంగా ఖర్చుచేశారు. ఈ మొత్తం కలుపుకుంటే ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఇంత ఖర్చుచేసినా అవన్నీ తాత్కాలిక భవనాలే. ఈ విషయాన్ని గత ప్రభుత్వమే చెప్పింది. కేవలం తాత్కాలిక భవనాల నిర్మాణం కోసం చదరపు అడుగుకు ఎక్కడైనా ఇంత ఖర్చు చేస్తారా? పైగా ఈ భవన నిర్మాణాల్లో డొల్లతనం రాష్ట్ర ప్రజానీకానికి తెలిసిందే. వర్షం నీరు కారడం, గదుల్లోకి మురుగు పొంగడం, గోడలు బీటలు వారడం చూస్తే వాటి గొప్పతనం అర్థమవుతుంది.

ప్రభుత్వ భవనాల్లో ఎక్కడైనా ఉండొచ్చు..

రుషికొండపై సీఎం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఏర్పాటుచేస్తే ఏదో తప్పన్నట్లుగా, చట్టవిరుద్ధమైనట్లు ఈనాడు పెడబొబ్బలు పెడుతోంది. విశాఖపట్నం పక్క దేశంలోనో, శత్రుదేశంలోనో ఉన్నట్లు చిత్రీకరిస్తోంది. అసలు రుషికొండలో ఉన్నవన్నీ ప్రభుత్వ భవనాలేనన్న పచ్చి నిజాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతోంది. వాస్తవానికి.. ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని ఎక్కడైనా పెట్టుకోవచ్చు. దీనికి రాజ్యాంగబద్ధంగా ఆయనకు సర్వాధికారాలు ఉంటాయి. ఈ నిజాన్ని ఈనాడు అంగీకరించదు.

కబ్జాలను దగ్గరుండి ప్రోత్సహించలేదా?

మరోవైపు.. విశాఖలో కార్యనిర్వాహక రాజధాని పేరుతో భూకబ్జాలకు పాల్పడుతున్నారంటూ ఆధారాలు లేకుండా ఈనాడు క్షుద్ర రాతలు రాస్తోంది. కానీ, టీడీపీకి చెందిన మాజీ ఎంపీ, బాలకృష్ణ వియ్యంకుడు తద్వారా చంద్రబాబుకు బంధువైన ఎంవీఎస్ మూర్తి ఎండాడ, రుషికొండ గ్రామాల పరిధిలోనే ఏకంగా 38.60 ఎకరాల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జాచేస్తే ఈనాడు కళ్లు మూసుకుని కూర్చుంది. పైగా ఈ కబ్జా జరిగింది ఎక్కడోకాదు.. రోజూ రుషికొండ చుట్టూ తప్పుడు కథనాలు అల్లుతున్న ప్రాంతానికి సరిగ్గా ఎదురుగానే. ఇంత జరుగుతుంటే అప్పట్లో చంద్రబాబు నోరు పెగల్లేదు.. రామోజీ పెన్ను కదల్లేదు. పైగా వారి కబ్జాలకు వత్తాసు పలికారు. కానీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూములను కబ్జాల చెర నుంచి విడిపిస్తోంది. ఇవి తొలగిస్తుంటేనే ఈనాడు దానిని అభివృద్ధి విధ్వంసంగా చిత్రీకరిస్తోంది. వాస్తవానికి ఈ ప్రభుత్వం రుషికొండలో మొదటి విడతలో 19.39 ఎకరాలను, రెండో విడతలో 4.74 ఎకరాలను కలిపి మొత్తంగా 24.13 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. కోర్టు స్టేతో మిగిలిన భూముల స్వాధీన ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడింది.

అభివృద్ధిపైనా ఈనాడు అక్కసు..

ఇక రుషికొండకు సమీపంలో హెలీప్యాడ్, రుషికొండ చుట్టూ గ్రావెల్ రోడ్డు 2019కి ముందే ఉన్నాయి. కానీ, ముఖ్యమంత్రి విలాసాల్లో భాగంగా వీటిని నిర్మించారంటూ ఈనాడు కలరింగ్ ఇచ్చింది. తాజాగా.. టూరిజం ప్రాజెక్టులో భాగంగా ఈ రోడ్డు మార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. చివరికి ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధిని కూడా ఈనాడు జీర్ణించుకోలేకపోతోంది. ఒక ప్రాంతాన్ని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేటప్పుడు.. ప్రజల నివాసాలు వస్తున్న కొద్దీ కరెంటు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తారు. ఇది ఏ ప్రభుత్వమైనా చేసేదే. కానీ, ఈనాడుకు మాత్రం వంకరగా కనిపిస్తోంది. ఎందుకంటే.. రామోజీ బుద్ధే వక్రబుద్ధి కాబట్టి!.



రుషికొండలో భూముల కబ్జాకు సంబంధించినచిత్రం ఇది:

- గులాబీరంగులో ఉన్న 19.39 ఎకరాల కబ్జా భూమిని మొదటివిడతగా ఈ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.
- ఆకుపచ్చ రంగులో 4.74 ఎకరాల కబ్జా భూమిని రెండో విడతగా స్వాధీనం చేసుకుంది.
- ఎరుపు రంగు గళ్లతో ఉన్న భూమి ఇంకా కబ్జాలో ఉంది. కబ్జా చేసిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను చాలా స్పష్టంగా చూడొచ్చు.

చంద్రబాబు పాలన అవినీతిమయం

1,118వ రోజు రిలే నిరాహార దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నాయకుల మండిపాటు



వార్నర్ లాంటి డాషింగ్ ఓపెనర్‌కు 10, 105 స్కోర్ల వద్ద ఏకంగా రెండుసార్లు లైఫ్‌లు వస్తే ఎంత విధ్వంసం సృష్టిస్తాడో పాక్‌కు తెలిసొచ్చేలా చేశాడు. మరోవైపు మార్ష్ కూడా ఆకాశమే హద్దుగా చెలరేగడంతో మైదానం సిక్సర్లతో హోరెత్తింది. వార్నర్ 85 బంతుల్లో వన్డేల్లో 21 సెంచరీని పూర్తి చేసుకోగా, మార్ష్ 100 బంతుల్లో రెండో శతకం సాధించాడు. 259 స్కోరు వద్ద మార్ష్‌ను షాహిన్ అవుట్ చేయడంతో పాక్ ఊపిరి పీల్చుకుంది. మ్యాక్స్‌వెల్ (0), స్మిత్ (7)లు నిరాశ పరిచినా... వార్నర్ ధాటి కొనసాగింది. 325 స్కోరు వద్ద రవూఫ్ అతని జోరుకు బ్రేకులేయడంతో 38 పరుగుల స్వల్ప వ్యవధిలో ఆసీస్ 6 వికెట్లను కోల్పోయింది.

అప్పుడు... ఇప్పుడు...

12 ఏళ్ల క్రితం భారత ఉపఖండంలో జరిగిన 2011 ప్రపంచకప్‌లో జింబాబ్వేపై పల్లెకెలెలో లంక ఓపెనర్లు దిల్షాన్, తరంగ 282 పరుగులతో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు చేశారు. మళ్లీ ఇప్పుడు భారత్‌లో రెండో అత్యధిక భాగస్వామ్యాన్ని ఆసీస్ ఓపెనర్లు వార్నర్, మార్ష్‌లు సాధించారు. తొలి వికెట్‌కు 259 పరుగులు జోడించారు. మొత్తం 13 వరల్డ్‌కప్‌ల చరిత్రలో ఓపెనర్లు శతక్కొట్టడం ఇది నాలుగోసారి మాత్రమే!

పాక్ జోడీదీ అదే బాట

పాకిస్తాన్‌తో పోల్చితే ఆస్ట్రేలియా బౌలింగ్ దళం పదునైంది. కమిన్స్, స్టార్క్, హాజల్‌వుడ్ అంతా నిప్పులు చెరిగే సమర్థులే! కానీ ఈ త్రయం పాక్ ఓపెనింగ్ జోడీని 21 ఓవర్లదాకా ప్రభావమే చూపలేకపోయింది. స్పిన్నర్లు జంపా, మ్యాక్స్‌వెల్‌లను బరిలోకి దించినా... షఫిక్-ఇమాముల్ జోడీ యథేచ్ఛగా తమ పరుగుల జోరు కొనసాగించడంతో వీరి ఇన్నింగ్స్ కూడా ఆసీస్ ఇన్నింగ్స్‌లా పరుగుల పట్టాలెక్కింది.



వార్నర్



మార్ష్

షఫీక్ 52 బంతుల్లో, ఇమాముల్ 54 బంతుల్లో ఫిఫ్టీలు సాధించారు. అయితే స్టొయినిస్‌కు బంతిని అప్పగించాక పరిస్థితి మారింది. 134 స్కోరు వద్ద ఓపెనింగ్ జోడీని స్టొయినిస్ తొలి బంతికే విడగొట్టాడు. తన వరుస ఓవర్లలో షఫిక్, ఇమాముల్‌లను పెవిలియన్ చేర్చడంతో ఆట రూటు మారింది. జంపా స్పిన్ తిరగడంతో కెప్టెన్ బాబర్ ఆజమ్ (18), రిజ్వాన్ (40 బంతుల్లో 46; 5 ఫోర్లు), ఇఫ్తికార్ (20 బంతుల్లో 26; 3 సిక్సర్లు) ఎంతో సేపు నిలువలేదు. దీంతో పాక్ పరాజయం ఖాయమైంది.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
న్యూజిలాండ్	4	4	0	8	1.923
భారత్	4	4	0	8	1.659
దక్షిణాఫ్రికా	3	2	1	4	1.385
ఆస్ట్రేలియా	4	2	2	4	-0.193
పాకిస్తాన్	4	2	2	4	-0.456
ఇంగ్లండ్	3	1	2	2	-0.084
బంగ్లాదేశ్	4	1	3	2	-0.784
నెదర్లాండ్స్	3	1	2	2	-0.993
అఫ్గానిస్తాన్	4	1	3	2	-1.250
శ్రీలంక	3	0	3	0	-1.532

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ప్రపంచకప్‌లో నేడు



శ్రీలంక X నెదర్లాండ్స్
వేదిక: లక్నో
ఉదయం గం. 10:30 నుంచి

ఇంగ్లండ్ X దక్షిణాఫ్రికా
వేదిక: ముంబై

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (సి) షాదాబ్ (సబ్) (బి) రవూఫ్ 163; మార్ష్ (సి) ఉసామ మీర్ (బి) షాహిన్ 121; మ్యాక్స్‌వెల్ (సి) బాబర్ (బి) షాహిన్ 0; స్మిత్ (సి అండ్ బి) ఉసామ మీర్ 7; స్టొయినిస్ (ఎల్బీడబ్ల్యూ) (బి) షాహిన్ 21; ఇంగ్లిస్ (సి) రిజ్వాన్ (బి) రవూఫ్ 13; లబుషేన్ (సి) షాదాబ్ (సబ్) (బి) రవూఫ్ 8; కమిన్స్ (నాటౌట్) 6; స్టార్క్ (సి) షకీల్ (బి) షాహిన్ 2; హాజల్‌వుడ్ (సి) రిజ్వాన్ (బి) షాహిన్ 0; జంపా (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 25; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 367. వికెట్ల పతనం:** 1-259, 2-259, 3-284, 4-325, 5-339, 6-354, 7-360, 8-363, 9-363. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 10-1-54-5, హసన్ అలీ 8-0-57-0, ఇఫ్తికార్ 8-0-37-0, రవూఫ్ 8-0-83-3, ఉసామ మీర్ 9-0-82-1, నవాజ్ 7-0-43-0.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: షఫీక్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టొయినిస్ 64; ఇమాముల్ (సి) స్టార్క్ (బి) స్టొయినిస్ 70; బాబర్ (సి) కమిన్స్ (బి) జంపా 18; రిజ్వాన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) జంపా 46; షకీల్ (సి) స్టొయినిస్ (బి) కమిన్స్ 30; ఇఫ్తికార్ (ఎల్బీడబ్ల్యూ) (బి) జంపా 26; నవాజ్ (స్టంప్డ్) ఇంగ్లిస్ (బి) జంపా 14; ఉసామ మీర్ (సి) స్టార్క్ (బి) హాజల్‌వుడ్ 0; షాహిన్ అఫ్రిది (సి) లబుషేన్ (బి) కమిన్స్ 10; హసన్ అలీ (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 8; రవూఫ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 19; **మొత్తం (45.3 ఓవర్లలో ఆలౌట్) 305. వికెట్ల పతనం:** 1-134, 2-154, 3-175, 4-232, 5-269, 6-274, 7-277, 8-287, 9-301, 10-305. **బౌలింగ్:** మిచెల్ స్టార్క్ 8-0-65-1, హాజల్‌వుడ్ 10-1-37-1, ప్యాట్ కమిన్స్ 7.3-0-62-2, ఆడమ్ జంపా 10-0-53-4, గ్లెన్ మ్యాక్స్‌వెల్ 5-0-40-0, స్టొయినిస్ 5-0-40-2.

హెచ్‌సీఏ కొత్త అధ్యక్షుడిగా జగన్‌మోహన్ రావు ఎన్నిక

ఒక ఓటు తేడాతో విజయం

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కొత్త అధ్యక్షుడిగా అరిశనపల్లి జగన్‌మోహన్ రావు ఎన్నికయ్యారు. శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఎన్నికల్లో యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ ప్యానెల్‌కు చెందిన జగన్‌మోహన్ రావు ఒక ఓటు తేడాతో తన సమీప ప్రత్యర్థి అమర్‌నాథ్ (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్)పై విజయం సాధించారు. జగన్‌మోహన్‌కు 63 ఓట్లు రాగా, అమర్‌నాథ్‌కు 62 ఓట్లు లభించాయి. అధ్యక్ష పదవికి బరిలో నిలిచిన అనిల్‌కుమార్‌కు 34, పీఎల్ శ్రీనివాస్‌కు 10 ఓట్లు దక్కాయి. మొత్తం 173 ఓట్లు అందుబాటులో ఉండగా నలుగురు ఓటర్లు గైర్హాజరయ్యారు. దాంతో 169 ఓట్లు పోలయ్యాయి. ఆరు పదవుల కోసం నాలుగు ప్యానెల్‌ల నుంచి 24 మంది పోటీ పడ్డారు. తాజా ఫలితాలతో హెచ్‌సీఏలో ఎట్టకేలకు అధికారికంగా ఎన్నికైన కార్యవర్గం బాధ్యతలు చేపట్టనుంది. అక్షర గ్రూప్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ అయిన జగన్‌మోహన్ రావు భారత హ్యాండ్‌బాల్ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ల క్రితం హెచ్‌సీఏ నిర్వహించిన తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో మెదక్ మావెరిక్స్ జట్టుకు యజమానిగా ఆయన క్రికెట్ వ్యవహారాల్లోకి అడుగుపెట్టారు. యునైటెడ్ మెంబర్స్ ఆఫ్



హెచ్‌సీఏ నుంచి ఇద్దరు, క్రికెట్ ఫస్ట్ ప్యానెల్ నుంచి ఇద్దరు, గుడ్ గవర్నెన్స్ ప్యానెల్‌ను ఇద్దరు చొప్పున విజయం సాధించగా, ఆనెస్ట్ హార్డ్ వర్కింగ్ హెచ్‌సీఏ ప్యానెల్ నుంచి ఎవరూ నెగ్గలేదు.

హెచ్‌సీఏ కొత్త కార్యవర్గం: ఎ.జగన్‌మోహన్ రావు (అధ్యక్షుడు), దల్జీత్ సింగ్ (ఉపాధ్యక్షుడు), ఆర్.దేవరాజ్ (కార్యదర్శి), బసవరాజు (సంయుక్త కార్యదర్శి), సీజే శ్రీనివాస్ (కోశాధికారి), సునీల్ కుమార్ (కౌన్సిలర్).

న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్‌తో ఆదివారం ధర్మశాలలో జరిగే తదుపరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో తన బౌలింగ్‌లోనే బంతిని ఆపే ప్రయత్నంలో గురువారం పాండ్యా చీలమండకు గాయమైంది. వెంటనే బౌలింగ్ నుంచి తప్పుకున్న అతడిని స్కాన్‌ల కోసం ఆస్పత్రికి పంపించారు. గాయం తీవ్రమైంది కాదని కెప్టెన్ రోహిత్ ఇప్పటికే ప్రకటించాడు. అయితే ముందు జాగ్రత్తగా విశ్రాంతి కోసం తర్వాతి మ్యాచ్‌ను పక్కన పెట్టినట్లు బీసీసీఐ ప్రకటించింది. తదుపరి చికిత్స కోసం అతను బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీకి వెళతాడు. అనంతరం ఈ నెల 29న ఇంగ్లండ్‌తో భారత్ ఆడే మ్యాచ్ కోసం పాండ్యా నేరుగా లక్నో చేరుకుంటాడు.



సెమీస్‌లో సింధు

ఒడెన్స్: డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ -750 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో భారత స్టార్ పీవీ సింధు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సింధు 21-19, 21-12తో సుపనిద కటిథోంగ్ (థాయ్‌లాండ్)పై గెలిచింది. 47 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధుకు తొలి గేమ్‌లో గట్టిపోటీ ఎదురైంది. అయితే రెండో గేమ్‌లో సింధు పూర్తి ఆధిపత్యం చలాయించి విజయాన్ని ఖాయం చేసుకుంది. నేడు జరిగే సెమీఫైనల్లో కరోలినా మారిన్ (స్పెయిన్)తో సింధు తలపడుతుంది. ముఖా ముఖీ రికార్డులో సింధు 5-10తో వెనుకబడి ఉంది. క్వార్టర్ ఫైనల్లో కరోలినా మారిన్ 19-21, 21-15, 21-18తో తై జు యింగ్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించింది.





బందరులో శాంతి ర్యాలీ

మచిలీపట్నంటౌన్: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ శుక్రవారం ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.



కలెక్టర్‌ను కలిసిన ఆర్డీవో

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.వాణి శుక్రవారం కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 525.50 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 7,987క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

దసరా ఉత్సవాల్లో 24/7 వైద్య సేవలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాల్లో 24 గంటలూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. అనారోగ్యానికి గురైన వారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కాగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వైద్య శిబిరాల్లోని వైద్యులు, సిబ్బందిని ఆమె అప్రమత్తం చేశారు. నిరంతరం వైద్య శిబిరాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారిని అప్రమత్తం చేస్తూ, నీరసించిన వారికి తక్షణ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఓం టర్నింగ్ పాయింట్ వద్ద స్పృహ కోల్పోయిన భక్తుడికి చికిత్స అందించడం ద్వారా సాధారణ స్థితికి వచ్చారు. అనంతరం 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ ఎవరికైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఆస్పత్రులకు తరలించాలని సూచించారు.

డీఈఐఈడీ పరీక్షల్లో 69.63 శాతం ఉత్తీర్ణత

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆగస్టులో ఏపీ ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్వహించిన డీఈఐఈడీ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి 69.63 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. ఆగస్టు పది నుంచి 17వ తేదీ వరకూ ఈ పరీక్షలు జరిగాయని అందులో 1,808 మంది హాజరు కాగా అందులో 1,259 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఉత్తీర్ణతకు సంబంధించిన డమ్మీ మార్కులిస్టు వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని తెలిపారు. రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు, సబ్జెక్టును సూచిస్తూ తగిన రుసుం చెల్లించిన చలానాతో పాటుగా డమ్మీ మార్క్స్ మెమోరాండమ్ నకలు, స్వీయ చిరునామాతో కూడిన ఎన్వలప్ కవర్‌ను దరఖాస్తుకి జతచేసి ఈ నెల 28వ తేదీ లోపు సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగం గొల్లపూడి వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. మార్కుల రీకౌంటింగ్‌కి సంబంధించిన ఫీజు ఒక్కో సబ్జెక్టుకి రూ.500లను ఏపీసీఎఫ్ఎంఎస్ సిస్టమ్ ద్వారా మాత్రమే చెల్లించాలని, ఎటువంటి డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించరని పేర్కొన్నారు.

రద్దయిన రైళ్లు పునరుద్ధరణ

లక్ష్మీపురం(గుంటూరు పశ్చిమ) : సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ ప్రయాణికుల సౌకర్యార్థం దసరాను పురస్కరించుకుని గతంలో రద్దయిన రైళ్లను ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు పునరుద్ధరించినట్లు సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నంబర్ 07783 విజయవాడ-గుంటూరు రైలు, 07779 గుంటూరు-మాచర్ల, 07580 మాచర్ల-నడికుడి, 07579 నడికుడి-మాచర్ల, 07780 మాచర్ల-గుంటూరు, 07788 గుంటూరు-మాచర్ల రైళ్లను ఈనెల 23 నుంచి 26 వరకు కేటాయించినట్లు తెలిపారు.

● మూలానక్షత్రం నేపథ్యంలో కిక్కిరిసిన దుర్గమ్మ కొండ ● సరస్వతీ దేవిగా కొలువుదీరిన అమ్మవారు
● అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

జనఝరి.. భక్తి హారతి

చదువుల తల్లికి భక్త నీరాజనం



నాట్య సౌరభం.. నృత్యం చేస్తున్న కళాకారిణి



పునర్దర్శన ప్రాప్తిరస్తు.. అమ్మవారిని దర్శించుకుని వస్తున్న భక్తులు

సరస్వతీ దేవిగా దుర్గమ్మ

అశేష భక్తజనావళి జయజయధ్వానాలతో ఇంద్రకీలాద్రి మార్మోగింది. అక్షర ప్రదాయిని వైదేహి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో దుర్గమ్మ ఆలయం పోటెత్తింది. దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో శుక్రవారం జగన్మాత జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున సర్వస్వతీ దేవిగా కొలువుదీరారు. గురువారం అర్ధరాత్రి నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయమంతా భక్తి పారవశ్యం, సాయంత్రం సాంస్కృతిక వైభోగంతో ఇంద్రగిరి మెరిసిపోయింది.



సత్కారం.. సీఎం వైఎస్ జగన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న మంత్రులు కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, ఎమ్మెల్యేలు వెలంపల్లి, మల్లాది, ఆలయ అర్చకులు తదితరులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దసరా మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు, రెవెన్యూ, దేవదాయ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. వినాయకుడి గుడి నుంచి ప్రారంభమైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కొండ దిగేందుకు మూడు నుంచి నాలుగు గంటలు పట్టిందని భక్తులు పేర్కొంటున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకూడదనే భావనతో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని క్యూలైన్‌లోనే కొండపైకి అనుమతించారు.



పూజలు ఇలా..

తెల్లవారుజామున అమ్మవారికి సరస్వతీదేవిగా అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం 1.20 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా దంపతులు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో కేఎస్ రామారావు దంపతులు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు అమ్మ వారిని తొలి దర్శనం చేసుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. సాయంత్రం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

21 గంటల పాటు దర్శనాలు..

శుక్రవారం తెల్లవారుజామున 1.20 గంటలకు దర్శనం ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగింది. ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి పంచభోగాలు, మధ్యాహ్నం 3.20 నుంచి 4.10 వరకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పణ, సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటలకు వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతుల నిమిత్తం దర్శనం నిలిపివేశారు. మిగిలిన 21 గంటల పాటు గంటకు సుమారు పదివేల చొప్పున 2.10 లక్షల మందికి అమ్మవారి దర్శనం కల్పించారు. సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మను మాజీ మంత్రి పుష్పశ్రీవాణి, ఎంపీ కేశినేని నాని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

నిండిన కంపార్టుమెంట్లు

అమ్మవారిని సరస్వతీదేవిగా దర్శించుకునేందుకు విజయవాడ, ఉభయ కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. దీంతో వీఎంసీ కార్యాలయం వంతెన భక్తులతో కిటకిటలాడింది. ఓ దశలో భక్తుల రద్దీ కంపార్టుమెంట్లను దాటి కనకదుర్గ ఫ్లై ఓవర్ దిగువన నుంచి శనేశ్వరాలయం వద్దకు చేరింది. రాత్రి ఒంటి గంటకు క్యూలైన్‌లోకి చేరిన భక్తులు మూడు, నాలుగు గంటల్లోనే అమ్మవారి దర్శనం పూర్తి చేసుకుని కొండ దిగువకు చేరుకున్నారు. పోలీస్ కమిషనర్ టి.కె. రాణా భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సూచనలు ఇచ్చారు.

అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట

మూలా నక్షత్రంను పురస్కరించుకుని సరస్వతీదేవిగా అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆ దిశగానే చర్యలు తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆలయం చుట్టూ ఉన్న గేట్లకు తాళాలు వేసిన కలెక్టర్ ఢిల్లీరావు ఆలయం లోపల ఉండి అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట వేశారు.

ప్రత్యేక ఆర్జిత సేవలకు డిమాండ్

మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీదేవి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేక ఖడ్గమాలార్చన, ప్రత్యేక కుంకుమార్చన, ప్రత్యేక చండీ హోమం, ప్రత్యేక శ్రీచక్రనవార్చనలో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు.

దుర్గగుడిపై నేడు

- తెల్లవారుజామున 4 గంటలకు అమ్మవారి దర్శనం
- ఉదయం 5 గంటలకు ఖడ్గమాలార్చన
- ఉదయం 7.10 గంటలకు కుంకుమార్చన
- ఉదయం 8 గంటలకు శ్రీచక్రనవార్చన
- ఉదయం 8 గంటలకు చండీహోమం
- సాయంత్రం 5 గంటలకు మహామండపం ఆరో అంతస్తులో అర్చక సత్కార సభ
- సాయంత్రం 6 గంటలకు ఆది దంపతుల నగరోత్సవ సేవ
- సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతులు, చతుర్వేద స్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం



హంస ముస్తాబు.. తెప్పోత్సవానికి సిద్ధమవుతున్న హంస వాహనం



అ.. అమ్మ.. చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

నేటి అలంకారం

లలితా త్రిపుర సుందరీదేవి



దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ శనివారం లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారు శ్రీచక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాది దేవతగా వేం చేసి, ఆరాధించే భక్తులను, ఉపాసకులను అనుగ్రహిస్తోంది. శ్రీలక్ష్మీదేవి, శ్రీ సరస్వతీదేవి, ఇరు వైపులా వింజామరలతో సేవిస్తూ ఉండగా చిరు మందహాసంతో వాత్సల్య రూపిణిగా చెరకుగడను చేతబట్టుకుని శివుని వక్షస్థలంపై కూర్చుని లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడిగా, అమ్మ వారు త్రిపుర సుందరీదేవిగా పూజలందుకుంటారు.



సంధ్యా సంబరం.. నగరోత్సవం

మేళతాళాలు, మంగళవాయిద్యాలు, చిన్నారుల కోలాట నృత్యాలు, కేరళ వాయిద్యాల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి నగరోత్సవం శుక్రవారం కనుల పండువగా.. వైభవోపేతంగా సాగింది. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాల నుంచి ఆది దంపతుల నగరోత్సవం బయలుదేరింది. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై ఆదిదంపతులు కొలువై ఉండగా నగరోత్సవం మహామండపం, గోశాల, కనకదుర్గనగర్, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. రాజగోపురం ఎదుట ఆదిదంపతులకు అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



కొండంత క్యూ.. అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు

విస్తరిస్తున్న ప్రకృతి

ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ప్రకృతి వ్యవసాయం.. ప్రస్తుతం ఎక్కడ చూసిన దీని గురించే మాట్లాడుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులు అందరూ ఈ అంశంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ఎరువులు, పురుగు మందులతో పండించిన పంట ఉత్పత్తులతో మానవ ఆరోగ్యానికి ముప్పు తప్పదని పరిశోధనల్లో వెల్లడవుతున్న తరుణంలో ప్రకృతి వ్యవసాయమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించి సాగు చేయటం వల్ల సాగు ఖర్చులు పెరిగి, పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. అసలు వాటి జోలికి వెళ్లకుండా ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన కషాయాలతో సాగు చేపట్టి నాణ్యమైన పంటలను ఉత్పత్తి చేయటానికి రైతులు ప్రకృతి సాగు వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ సహకారం, కమ్యూనిటీ నేచర్ ఫార్మింగ్ సిబ్బంది సాయంతో ప్రకృతి వ్యవసాయం ముందుకు సాగుతోంది. ముఖ్యంగా మహిళా సంఘాలకు ప్రకృతి వ్యవసాయం, ఇంటి పెరట్లో కూరగాయలు పెంచుకునే వారికి కిచెన్ గార్డెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు.




అనిగండ్లపాడులో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరి

కషాయాలు, జీవామృతాలు..


- కాయ తొలుచు పురుగు, కాండం, ఆకులు తొలిచే పురుగుల నివారణకు వావిలాకు కషాయం, బ్రహ్మాస్త్రం, అగ్న్యాస్త్రం కషాయాల ద్వారా పెద్ద పురుగు చంపటానికి, పంటలను నాశనం చేసే పురుగుల నివారణ సాధ్యమవుతుంది.
- వీటిల్లో బ్రహ్మాస్త్రం ఆవుపంచకం, వేప ఆకు, ఉమ్మెత్త ఆకు, బొప్పాయి ఆకు, ఆముదం ఆకు, కానుగ ఆకు కలిపి తయారు చేస్తారు.
- అలాగే అగ్న్యాస్త్రంలో ఆవు పంచకం, వేపాకు, ఉమ్మెత్త ఆకుతో పాటు పొగాకు, జిల్లేడుతో, వెల్లుల్లితో కషాయం చేస్తారు.
- మరోవైపు బీజామృతంతో విత్తనశుద్ధి, ద్రవ జీవామృతంతో భూమి సారవంతం, తెగుళ్ల నివారణ, ఘన జీవామృతం పంటలు బాగా పెరిగేందుకు, భూమి లోపల హాని చేసే పురుగుల నివారణకు, పంటకు సరిపడ శక్తి ఉండేందుకు వినియోగిస్తున్నారు. వీటిని రైతులు తయారు చేసుకుని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు.

ఆరోగ్యకరమైన ఉత్పత్తులు..



ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల ఉత్పత్తుల్లో ఎటువంటి దుష్ప్రభావం ఉండదు. పెనుగంచిప్రోలు మండలంలో అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు గ్రామాల్లో ఈ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎక్కువగా దృష్టి పెట్టారు. ప్రకృతి వ్యవసాయం , గృహాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలన్నా, రైతులకు కషాయాల తయారీపై కూడా అవగాహన కల్పిస్తాం. – జి. మన్నూరప్ప, సబ్ డివిజనల్ యాంకర్, ప్రకృతి వ్యవసాయ విభాగం

ప్రభుత్వ ప్రోత్సాహం..



ప్రకృతి వ్యవసాయం సాగుకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్నిస్తోంది. జిల్లాలో ఎకరం చొప్పున 18,100 ఎకరాల్లో 18,100 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. కషాయాలు, ఘన, ద్రవ జీవామృతాలు, కషాయాల తయారీపై సిబ్బంది రైతులకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు రావటంతో పాటు గిట్టుబాటు ధరలు కూడా లభిస్తాయి. కిచెన్ గార్డెన్స్‌పై కూడా మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం

– విజయకుమారి, డీపీఎం, ప్రకృతి వ్యవసాయం, ఎన్టీఆర్ జిల్లా

పేదల సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



క్యాన్సర్ పేషంట్ వైద్యానికి రూ.14 లక్షల ఎల్ఓసీ సాయం అందజేస్తున్న మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పేషంట్‌కు అన్ని విధాలా అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాష్ నగర్ కు చెందిన శీల రాఘవేంద్రరావు(41) రెండేళ్ల క్రితం బ్లడ్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఎడమ భుజానికి వ్యాధి తీవ్రత ఎక్కువ ఉండటంతో.. వైద్యం చేయించుకునేంత ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే మల్లాది విష్ణుని కలిసి పరిస్థితిని వివరించారు. కుటుంబసభ్యుల అభ్యర్థనను పరిశీలించిన మల్లాది విష్ణు.. సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవానికి ఏ కన్వెన్షన్‌కు విచ్చేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డికి వారి కుటుంబ దయనీయ స్థితిని వివరించారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి.. రాఘవేంద్రరావును ఆదుకునేందుకు తక్షణ సాయంగా గంటలోనే సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ. లక్ష మంజూరు చేశారు. అలాగే మెరుగైన వైద్య సహాయం అందించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాజాగా మరో రూ. 14 లక్షల ఎల్ఓసి పత్రాన్ని విడుదల చేయగా.. సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ హాల్ నందు శుక్రవారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు అందజేశారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, వారికి సహకరించిన ఐదుగురికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి పి.భాస్కరరావు శుక్రవారం తీర్పు వెల్లడించారు. నిల్లా దుర్గాప్రసాద్ కుటుంబంతో కలిసి విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో నివాసం ఉంటూ జ్యూయలరీ షాపు నిర్వహిస్తుంటాడు. అదే షాపులో పని చేసే మజ్జి సింహాచలంతో దుర్గాప్రసాద్ భార్య నిల్లా మల్లికా నాగ కోట సోమేశ్వరీ వివాహేతర సంబంధం పెట్టుకుంది. వీరికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించేందుకు ఇద్దరు కలిసి పథకం పన్నారు. 2016 నవంబర్ 15న దుర్గప్రసాద్ కళ్లల్లో కారం చల్లి రోగలి బండతో తలపై మోది హత్య చేశారు. అనంతరం సింహాచలం మరో ఐదుగురి సహకారంతో మృత దేహాన్ని తీసుకెళ్లి గుణదల రైల్వే ట్రాక్ పక్కన పడేసి వెళ్లిపోయారు. మర్నాడు మృతుని భార్య తనకు ఏమీ తెలియనట్లు తన భర్త దుర్గాప్రసాద్ కనిపించడం లేదని అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో దుర్గప్రసాద్‌ను భార్య సోమేశ్వరి ప్రియుడితో కలిసి హత్య చేసినట్లు నిర్ధారణ అయింది. సోమేశ్వరి, సింహాచలంకు జీవిదు ఖైదు, రూ.10 వేలు జరిమానా, వారికి సహకరించిన మరో ఐదుగురికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.4వేలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

చెక్కు బౌన్స్ కేసులో ఏడాది జైలు

ఉయ్యూరు: చెక్కు బౌన్స్ కేసులో నిందితురాలికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఉయ్యూరు 10వ అదనపు మెట్రోపాలిటిన్ న్యాయమూర్తి కె.శ్రీహరి తీర్పునిచ్చారు. ఉయ్యూరుకు చెందిన సుజాత వద్ద లక్ష్మి 2016లో 2.75 లక్షలు అప్పుగా తీసుకుంది. ఆ బాకీ నిమిత్తం 2018లో ఎస్‌బీఐ పామర్రు బ్రాంచి పేరున చెక్కు ఇచ్చారు. ఆ చెక్కు బ్యాంకులో చెల్లకపోవటంతో సుజాత కోర్టును ఆశ్రయించారు. కేసును న్యాయమూర్తి కె.శ్రీహరి శుక్రవారం విచారించి నిందితురాలు లక్ష్మికి ఏడాది జైలు శిక్ష, రూ.4.15 లక్షలు పరిహారం సుజాతకు చెల్లించాలని తీర్పు వెల్లడించారు.

స్మృతివనం పనుల పరిశీలన

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతి వనాన్ని ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. ఇందుకోసం ప్రతిరోజూ 500 మంది కార్మికులు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. విగ్రహ నిర్మాణ పనులను ఆమె శుక్రవారం విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు. సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్మృతి వనం పనులు త్వరగా పూర్తి చేసి నవంబర్ 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట జోనల్ మేనేజర్ సీతారాం, డెప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కేపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు, ప్రాజెక్ట్ మేనేజర్ కె.కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ట్రాలీ లారీ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు

గన్నవరం: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారకుడైన ట్రాలీ లారీ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం గన్నవరం 12వ ఏఎంఎం కోర్టు తీర్పునిచ్చింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కేసరపల్లిలో జాతీయ రహదారి బైపాస్ వద్ద 2018 జనవరి 3వ తేది రాత్రి విజయవాడ వైపు వెళ్తున్న ట్రాలీ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న విజయవాడలోని రామకృష్ణపురానికి చెందిన షేక్ బాషా మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారకుడైన ఒడిశాకు చెందిన ట్రాలీ లారీ డ్రైవర్ కృష్ణ సాహుపై కేసు నమోదు చేయడంతో పాటు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడైన కృష్ణ సాహుకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో రెండు నెలలు జైలుశిక్షను పొడిగించాలని జడ్జి తీర్పులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

● జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహానికి దరఖాస్తు చేసుకోండి

చిలకలపూడి(మచిలీపట్నం): జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డెప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ప్రిలిమినరీలో అర్హులైన అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో నవంబరు 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో సీఆర్పీ దుర్మరణం

జి.కొండూరు: ఆగి ఉన్న మినీ ట్రక్కు వాహనాన్ని స్కూటీ ఢీకొన్న ఘటనలో సీఆర్పీగా పనిచేస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలలోకి వెళ్తే...ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన కోనేరు సరితారాణి(40) వెల్వడం ప్రభుత్వ హైస్కూల్లో సీఆర్పీ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు మైలవరం నుంచి తన స్కూటీపై కుమారుడు ప్రదీప్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం బయలుదేరారు. వెలగలేరు గ్రామంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కన ఆగి ఉన్న మినీ ట్రక్కు వాహనం డోరును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రహదారిపై పడిపోయిన సరితారాణి అక్కడికక్కడే మృతిచెందగా కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని విజయవాడలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ధర్మరాజు తెలిపారు.


సరితరాణి(ఫైల్)

HINDUJA LEYLAND FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, CIN: U65993MH2008PLC384221.
బ్రాంచ్ ఆఫీస్ : రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్షన్ 13(2) తో చదువబడే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ **మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HLF)** అధీకృత అధికారి **02.08.2022** తేదీ గల డిమాండ్ నోటీస్ జారీచేసి సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలను కోరారు.

రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) చట్టబద్ధమైన కాలవ్యవధిలోగా సదరు మొత్తాని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8కి అనుగుణంగా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద దిగువ పట్టికలో మరింత పూర్తిగా మరియు వివరంగా తెలియజేసిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, ఉన్నది ఉన్నట్టుగా మరియు అక్కడ ఏమున్నది అదే స్థితిలో మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదికపైనా"** ప్రజల నుండి సీల్డ్ బిడ్లు కోరడం ద్వారా **05.12.2023న 16.00 గంటలకు** విక్రయించబడునని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. వేలం అమ్మకంలో పాల్గొనదలచిన వారు తమ బిడ్లను RPAD ద్వారా మాత్రమే KYC డాక్యుమెంట్లతోపాటు అధీకృత అధికారి M/s HLF, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వారికి అడ్రస్ చేసి సీల్డ్ కవర్లలో A/C **M/s Cosmos రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్** మరియు ఇతరుల ఆస్తుల అమ్మకం కొరకు ఆఫర్ అని పేర్కొంటూ **05.12.2023న 16.00 గంటలలోగా** దిగువ సంతకందారుకు పంపవలెను. **05.12.2023న 16.00 గంటలు** మరియు ఆతరువాత అందిన బిడ్లు తిరస్కరించబడతాయి. **05.12.2023న 16.00 గంటల వరకు** RPAD ద్వారా అందిన సీల్డ్ బిడ్స్ దిగువ తెలిపిన ప్రదేశంలో **07.12.2023న 16.30 గంటలకు** తెరువబడును. గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధృవీకరణ అందిన తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తం చెల్లించవలెను. పైన తెలిపిన విధంగా మిగిలిన మొత్తం డిపాజిట్ చేసిన మీదట మాత్రమే అమ్మకం పూర్తవుతుంది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా	సెక్యూర్డ్ రుణం (రూ.)	ఆస్తి కొరకు నిర్ణయించిన రిజర్వు ధర	టైటిల్ వెరిఫికేషన్ కోసం ప్రదేశం
M/s Cosmos రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్- రుణగ్రహీత, 32-8-17 మరియు 17-A, 32-2-6, మధు మహాలక్ష్మి కాంప్లెక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-520010 **శ్రీ సుబ్రమణ్యం మాగంటి-సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణాజిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **శ్రీ M V శ్రీనివాస్-సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణాజిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **M/s రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ -సహ రుణగ్రహీత,** డోర్ నం. 7, ప్లాట్ నం. A7, 2-A5, సనత్‌నగర్ మెయిన్ రోడ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018 **M/s కృష్ణ ప్రియ ఆటోమొబైల్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 4-151, AP సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108 **M/s లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణా జిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **M/s రాధా మాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 4,151, కరెన్సీ నగర్, AP సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, NH-5, ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ-521108	రూ. 44,23,44,676/- (20.10.2023 నాటికి నలభైనాలుగు కోట్ల ఇరవై మూడు లక్షల నలభైనాలుగు వేల ఆరువందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తిరిగి చెల్లింపు జరిపే తేదీ వరకు తదుపరి వడ్డీ+ చట్టబద్ధమైన వ్యయాలు + లీగల్ వ్యయాలు+ అనుషంగిక చార్జీలు	రూ. 30,15,00,000/- (ముప్పై కోట్ల పదిహేను లక్షల రూపాయలు మాత్రమే) **బయానా** టెండరు మొత్తంలో 25%	మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, **టెండరు తెరుచు ప్రదేశం** మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 **టెండరు తెరుచు తేదీ మరియు సమయం** 07.12.2023న 16.00 గంటలకు

సంప్రదించవలసిన నంబర్లు : TNCHCHC000192, TNCHCHC000193 & TNCHCHC000194

సెక్యూర్డ్ ఆస్తి వివరణ : విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుణదల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వచ్చినట్టి, కృష్ణా జిల్లా, విజయవాడ తాలూకా, గుణదల గ్రామం, సర్వే నం. 472/3 మరియు 473లో ఉన్న ప్లాట్ నం. 87 కలిగిన 6707.65 చ.గజాల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు. ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, దక్షిణం : పెయింట్ ఫ్యాక్టరీ ఆస్తి, తూర్పు : మిత్రా ఏజెన్సీ వర్క్ షాప్, పశ్చిమం: శ్రీధర్ ఇంజిరింగ్ అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

గమనిక : కాగోరు కొనుగోలుదారులు డాక్యుమెంట్లను పరిశీలించుకొని, ఆస్తిని తనిఖీ చేసుకొని మరియు ఆస్తి యొక్క టైటిల్, స్వభావం మరియు స్థితికి సంబంధించి పూర్తిగా సంతృప్తి చెందిన తర్వాతనే వేలంలో పాల్గొనవలసిందిగా కోరబడుతున్నారు. ఆస్తి యొక్క టైటిల్ లేదా స్వభావానికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తిన సందర్భంలో అమ్మకం నిర్ధారణ తర్వాత రిఫండ్ ఇవ్వబడదు.

వేలం నియమ నిబంధనలు

1) ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే", ఉన్నది ఉన్నట్టుగా మరియు అక్కడ ఏమున్నది అదే స్థితిలో** విక్రయించబడుతున్నది.
2) ఆసక్తిగల పార్టీలు సదరు ఆస్తి కొనుగోలు కోసం RPAD ద్వారా ఆథరైజ్డ్ ఆఫీసర్, **M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు అడ్రస్ చేసిన తమ టెండర్లను సీల్డ్ కవర్‌లో ఉంచి శ్రీ మధుసూదన శర్మ మరియు ఇతరుల ఆస్తి వేలం అమ్మకం కొరకు ఆఫర్ అని పేర్కొంటూ తమ టెండర్లను పంపవలెను. M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడితోపాటు సంప్రదించవలసిన నంబర్లు : TNCHCHC000192, TNCHCHC000193 & TNCHCHC000194 అని పేర్కొంటూ లేదా RTGS ద్వారా తమ టెండర్లను పంపవలెను. RTGS వివరాలు : అకౌంట్ హోల్డర్ పేరు : M/s హిందూజా లే ల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ అకౌంట్ నం. 3011253960, బ్యాంక్ పేరు : కొటక్ మహీంద్రా బ్యాంక్, అన్నాశాలై, చెన్నై-600002 A/C - కరెంట్ అకౌంట్, IFC Code-KKBK0000462 బయానా (Earnest Money Deposit) నిమిత్తం టెండరు మొత్తంలో 25% మొత్తాన్ని M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెన్నై వద్ద చెల్లించబడేలా చెల్లించాలి. టెండరు విజయవంతం కాకపోతే ఈ మొత్తం వాపసు ఇవ్వబడును. M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, నంబరు 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వారికి **05.12.2023న 16.00 గంటలకు** లేదా ఆలోగా టెండరు చేరవలెను.
3) సీల్డ్ కొటేషన్‌ను RPAD ద్వారా **05.12.2023 వరకు** స్వీకరించబడతాయి మరియు అవి **07.12.2023న 16.30 గంటలకు M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్,** రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వద్ద తెరువబడతాయి. కవర్లు తెరిచిన తర్వాత అత్యధిక టెండరుదార్లు ప్రకటించబడతారు.
4) అతని పేరున అమ్మకం కొట్టివేయబడినట్లు సమాచారం అందిన తరువాత 15 రోజులలోగా మిగిలిన అమ్మకం ప్రతిఫలం మొత్తం చెల్లించుటకు గెలుపొందిన బిడ్డరు విఫలమైతే అతను/ఆమె డిపాజిట్ చేసిన బయానా మొత్తం అధీకృత అధికారిచే ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా స్వాధీనం చేసుకోబడుతుంది.
5) రిజర్వు ధరకంటే తక్కువకు అందిన టెండర్లు తిరస్కరించబడతాయి.
6) గెలుపొందిన బిడ్డరు చట్టప్రకారం వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీ మొదలగువాటికి సంబంధించి కన్వేయన్స్ కొరకు చెల్లించదగు చార్జీలు/రుసుము చెల్లించాలి.
7) అమ్మకం క్రింద ఉన్నటువంటి ఆస్తికి సంబంధించి ఏదేని చార్జి, లీన్, తాకట్టు రుణభారాలు, ఆస్తి పన్ను లేదా ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఉన్నటువంటి ఇతర బకాయిల కొరకు అధీకృత అధికారి బాధ్యత వహించరు.
8) కాగోరు కొనుగోలుదార్లు వేలంలో పాల్గొనే ముందు ఆస్తిని చూసుకొని మరియు టైటిల్ డీడ్స్ పరిశీలించుకోవలసిందిగా కోరబడుతున్నారు. వేలంలో పాల్గొన్న తరువాత గెలుపొందిన బిడ్డరుకు బయానా వాపసు ఇవ్వబడదు.
9) ఎట్టి కారణాలు తెలియజేయకుండా టెండరును అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా అమ్మకంను వాయిదా వేయుటకు/రద్దు చేయుటకు అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు గలదు.
10) అమ్మకం అధీకృత అధికారి నిర్ధారణకు లోబడి ఉంటుంది.
11) కాగోరు బిడ్డర్లు ఆస్తి తనిఖీ కోసం టెండరు స్వీకరణకు ఆఖరి తేదీలోగా ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో అధీకృత అధికారి (9363542420) వారిని సంప్రదించవచ్చును.
12) కాగోరు బిడ్డర్లు తమ ఆఫర్‌ను దాఖలు చేసేముందు ఆస్తుల స్థితి/విలువ/టైటిల్/కొలతలు మొదలగువాటికి సంబంధించి తమంతతాము సంతృప్తి చెందవలసి ఉంటుంది. ఆస్తి అన్ని వివరాలు అధీకృత అధికారిచే స్వీకరించబడిన సమాచారం ప్రకారం ఉన్నాయి. మరియు అందువల్ల సమాచారంలో ఏదేని వ్యత్యాసం కొరకు అధీకృత అధికారి బాధ్యత వహించరు.
13) రుణగ్రహీతలు /సహ రుణ గ్రహీతలు /గ్యారంటార్లు/తనఖాపెట్టిన వ్యక్తులు దీనిని అమ్మకం కొరకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా పైన తెలిపిన విధంగా పూర్తి రుణబాధ్యతను తీర్చి స్థిరాస్తులు విడిపించుకునేందుకు రుణగ్రహీతలకు చివరి మరియు తుది అవకాశం ఇవ్వబడినది. అవిధంగా చేయడంలో విఫలమైతే పైన పేర్కొన నియమ నిబంధనల ప్రకారం ఆస్తులు విక్రయించబడతాయి. పైన తెలిపిన చట్టం లేదా ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి లభించే ఎటువంటి ఇతర హక్కులకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు : శ్రీ N. ఉదయకుమార్ (అధీకృత అధికారి) - 9363542420

తేది : 21.10.2023

మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HLF) తరఫున
అధీకృత అధికారి

HDFC BANK

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.

బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హర్ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008. ఫోన్: 0866-2429130.
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013.
CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

స్థిరాస్తుల యొక్క వేలం కొరకు అమ్మకం ప్రకటన (కేవలం ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు. సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా కాలమ్ (ఎ)లో సూచించబడిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన / చార్జీచేయబడిన కాలమ్ (సి)లో వివరించబడిన దిగువనీయబడిన స్థిర ఆస్తి (ఆస్తులు) హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్ (డి)లో తెలిపిన విధంగా సంజ్ఞాత్మక / భౌతిక స్వాధీనత చేయబడినవి. (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది). అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితి లో" (హెచ్.డి.ఎఫ్.సి) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద కాలమ్ (ఎ) లో సూచించిన ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) / సంబంధిత ఋణగ్రహీత(లు) / తనఖా ఋణగ్రహీత(లు) (మరణించినందున) యొక్క చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల)కు సందర్భాన్నిబట్టి ఇందుమూలముగా తెలియజేయడమైనది. అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.hdfcbank.com లో ఇవ్వబడిన లింక్‌ను చూడండి.

క్ర. సం.	(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)	(హెచ్)	(ఐ)
	ఋణగ్రహీత(లు)/తనఖా ఋణగ్రహీత(లు)/ గ్యారంటరు(లు)/సంబంధిత ఋణగ్రహీత(లు)/ తనఖా ఋణగ్రహీత(లు)/గ్యారంటరు(లు) (మరణించినందున) యొక్క చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(లు) పేర్లు సందర్భాన్ని బట్టి.	రాబట్టుకోవల్సిన బకాయిలు (హామీగల రుణం) (రూ.)	స్థిరాస్తి వివరాలు/హామీగల ఆస్తి వివరము 1 చ.మీటర్ 10.76 చ.అ.లకు సమానం)	స్వాధీనత రకం	రిజర్వ్ ధర	ధరావతు (రూ.)	వేలం తేది మరియు సమయం	తనిఖీ తేది	బిడ్స్ దాఖలుకు చివరి తేది:
1	శ్రీమతి పిండి సలోమీ (రుణగ్రహీత), శ్రీ పిండి స్టీఫెన్ (సహ-ఋణగ్రహీత) & మెస్సర్స్ పైన్ క్యాసిల్ హోమ్ గెస్ట్ హౌస్ (సహ-ఋణగ్రహీత)	డి. 31-డిసెంబర్-21* నాటికి బకాయి రూ.84,26,955/-	కృష్ణాజిల్లా, పటమట యస్.ఆర్.ఓ, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పటమట, సర్వే నెం.171/4, మున్సిపల్ వార్డు నెం.29, పాత అసెస్మెంట్ నెం.36075/1, క్రొత్త అసెస్మెంట్ నెం.596231, డోర్.నెం.56-15-41, మొత్తం 524 చ.గ.లు లేదా 438.132 చ.మీ.లలో 80 చ.గ.లు లేదా 66.890 చ.మీ.ల అవిభాజ్యపు స్థలంలో 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా, 1850 చ.అ.ల (కామన్ ఏరియాతో గల ప్లింత్ ఏరియా)తో గల "సాయి మిత్ర రెసిడెన్సీ" క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి-1 ఈ దిగువ హద్దులలో మొత్తం భూమికి హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: కటకం గురవయ్య గారి ఆస్తి, పడమర: శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ వారి ఆస్తి, ఉత్తరం: గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సాయి మిత్ర రెసిడెన్సీ, క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం.జి-1కు హద్దులు: తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి పార్కింగ్, దక్షిణం: కటకం గురవయ్య గారి ఆస్తి, పడమర: శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ కాంపౌండ్ గోడ, ఉత్తరం: గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సంప్రదించవలసిన వ్యక్తి: భరత్ - మొబైల్ నెం. 9426794680.	భౌతికంగ	రూ. 80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	15-11-2023 నాటి ఉ 11.00 గం॥ల నుండి 12.00 గం॥ మధ్య (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అమ్మకం ముగిసే వరకు)	06-11-2023 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల మధ్య	14-11-2023 నాటి సాయంత్రం 05.15 లోగా

*చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు వర్తించు విధంగా సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీ, అయిన సంభవనీయ ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా సహా.
HDFC యొక్క అధీకృత అధికారికి తెల్సినంత మరియు అతని వద్ద ఉన్న సమాచారం మేరకు పై స్థిరాస్తులు / హామీగల ఆస్తులకు సంబంధించి ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు లేవు.

తేది : 21-10-2023
ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్

క్లుప్తంగా

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడంతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చినట్లు డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను తెలిపారు. అందులో భాగంగా ప్లస్ టు జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపాల్స్‌గా , జిల్లా పరిషత్ పీజీటీలకు పూర్తిస్థాయి వేతన స్కేల్‌తో పదోన్నతులు కల్పిస్తామని తెలియచేసినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను నగరంలోన తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఉపాధ్యాయులకు సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ సానుకూలంగా స్పందించడంపై శ్రీను కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంది వెంకట రమణ కూడా ఉన్నారు.

ఘనంగా జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్ట



హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ఇందిరానగర్‌లోని శ్రీసత్య సాయిబాబా మందిర ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు యార్లగడ్డ వెంకటేశ్వర రావు, మాధవి దంపతులచే వేదపండితులు విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ముందుగా అష్టోత్తర శతనామాలతో పాదుకా పూజ, శాంతి హోమం జరిగింది. విగ్రత దాతల చేతుల మీదగా జ్ఞాన సరస్వతి అమ్మవారిని ప్రతిష్టించారు. కొమరగిరి చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, గరికపాటి రామకృష్ణ, బాల సాయిజ్యోతి పాల్గొన్నారు.

సరస్వతీదేవిగా అమ్మవారు



సిద్ధార్థ ప్రాంగణంలో సరస్వతీదేవిగా అమ్మవారు



వాసవీ సేవా సంఘంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు



మహాశక్తి దేవస్థానంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు



త్రిశక్తి పీఠంలో మహాసరస్వతీ దేవి అలంకారంలో కాళీమాత అమ్మవారు



త్రిశక్తి పీఠంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల్లో ఆరో రోజు అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మూలనక్షత్రం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. దీంతో ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ప్రతిరోజూ నిర్వహిస్తున్న గణపతి పూజ, గోపూజ, శత చండీ హోమంలో దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన శాంతిక ళ్యాణం, పల్లకీసేవ కనుల పండువగా నిర్వహించారు. పల్లకీ మోసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. మధ్యాహ్నం సేవల్లో పాల్గొన్న వారికి అన్నప్రసాద వితరణ జరిపారు. సాయంత్రం సామూహిత సహస్ర లలిత పారాయణం, నీరాజన మంత్ర పుష్పాలు వంటివి ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బృందావనకాలనీలోని అనంత్ డైమండ్స్ వద్ద దసరా మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని శ్రీసరస్వతీదేవి అలంకారంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. మూలనక్షత్రం రోజున అమ్మవారి తీర్థప్రసాదాలను పెద్దసంఖ్యలో భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ అధినేతలు జాస్తి వెంకట భానుప్రకాష్, పద్మప్రియలు పాల్గొన్నారు.



సిద్ధార్థలో సామూహిక కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు

కృష్ణలంక(విజయవాడతూర్పు): దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా కృష్ణలంక, మెట్లబజార్‌లోని వాసవీ సేవా సంఘంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయ దంపతులు అమ్మవారికి సామూహిక కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మానేపల్లి మాణిక్యాలరావు, గొంట్లా రామ్మోహనరావు, కోశాధికారి చందలూరి వెంకట సుబ్బారావు, గౌరవ సలహాదారుడు మట్టా సుబ్బారావు, పచ్చిపులుసు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోటలోని శ్రీ మహాశక్తి దేవస్థానంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు అధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని శ్రీకాళీమాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తిపీఠం)లో కాళీమాత అమ్మవారు మహాసరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూలా నక్షత్రం సందర్భంగా వందలాది మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్‌కుమార్, పుల్లయ్య, ఆధ్యాత్మిక సలహాదారుడు భారతుల విజయకిరణ్, సూపరింటెండెంట్ మధుసూదనరావు, ఆలయ అర్చకులు వ్యాకరణం శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి అలంకారంలో దర్శనం..

ఆటోనగర్(విజయవాడతూర్పు): దర్శిపేటలో వేంచేసిఉన్న రాజరాజేశ్వరి లలితా పరమేశ్వరి అమ్మవార్ల దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉభయదాతలు కానూరు బసవపున్నారావు, వెంకట ధనలక్ష్మి ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు చేశారు. మూల నక్షత్రం సందర్భంగా చదువుల తల్లి సరస్వతి అమ్మవారి పూజా అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం విజయవాడ నాట్యవేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్ భరత నాట్యం, కూచిపూడి నాట్యం ప్రదర్శనలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆవుల నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఆటోనగర్(విజయవాడతూర్పు): దత్తపీఠంలోని సరస్వతి దేవాలయంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పండితులు సరస్వతి అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో స్వయంగా సరస్వతి అమ్మవారికి అభిషేకం చేయించారు. పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మరకతరాజరాజేశ్వరి అమ్మవారికి సాయంత్రం గారెలు మహా నివేదన చేశారు. భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు.



దర్శిపేటలో పూజలు చేస్తున్న భక్తులు



టిక్కిల్‌రోడ్డులోని అనంత్ డైమండ్స్ వద్ద ప్రసాదాల వితరణ



సిద్ధార్థ ప్రాంగణంలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం



పిల్లలతో అక్షరాభ్యాసం చేస్తున్న దృశ్యం











కనులపండువగా మహోత్సవాలు

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కొండంతా కనులపండువగా మారింది. మూలా నక్షత్రం రోజైన శుక్రవారం అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖలకు చెందిన అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. అమ్మవారిని కనులారా దర్శించుకొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధిలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. కళావేదికపై నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ











దసరా ఉత్సవాల్లో క్యూలైన్లు పరిశీలన

లబ్బీపేట(విజయవాడతూర్పు): మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సామాన్య భక్తులు త్వరగా దర్శనం కల్పించేలా మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన కొండ కింది భాగం నుంచి క్యూలైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తుల రద్దీని క్రమపద్ధతిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేశారు. మరుగుదొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూలైన్‌లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిరంతరం క్యూలైన్‌లో ఉన్న భక్తులకు తాగు నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విజయ దశమి వరకూ అధికారులందరూ వారికి కేటాయించి స్థలాల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. నగరంలోని సీతమ్మ వారిపాధాలు, శనీశ్వర స్వామి ఆలయం, దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, భవానిపురం పున్నమి ఘాట్‌లను శుక్రవారం ఉదయం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బంది తో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్లో పారిశుద్ధ్యాన్ని నిర్వహించేందుకు ఆదేశాలిచ్చారు. కృష్ణవేణిఘాట్‌లోని కన్వేయర్ బెల్ట్ ను పరిశీలించి కన్వేయర్ బెల్ట్ చుట్టూ బ్యారిగేట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను సూచించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డెప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.



క్యూలైన్‌లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

కలెక్టర్ రాజాబాబు

పెనమలూరు: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధి కార్మికనగర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పేదలు వైద్యానికి ఎంతో ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి పేదలు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదని జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 317 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 1.70 లక్షల మందికి టోకెన్లు ఇచ్చి వైద్య పరీక్షలు చేశారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యం, శస్త్ర చికిత్సలకు రిఫరల్ ఆస్పత్రులకు పంపి వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి అన్నారు. వైద్య సిబ్బందిని ఇంటింటికీ పంపి వారి ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. 7రకాల ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే పార్థసారధి పేదలకు మందులు పంపిణీ చేశారు. చిరుధాన్యాల స్టాల్‌ను పరిశీలించారు.

మనోహరం కూచిపూడి నృత్యం

విజయవాడ కల్చరల్: బ్రహ్మోత్సవాల్లో భాగంగా లబ్బీపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం డాక్టర్ వేదాంతం పార్థసారథి బృందం ప్రదర్శించిన నర్తశాల నృత్య రూపకం మనోహరంగా సాగింది. రచన దర్శకత్వం డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి. కళాకారులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.



● అనుష్క ● రకుల్ ● కృతీ శెట్టి

సినిమా తర్వాత సినిమా... ఒకేసారి రెండు లేక మూడు సినిమాలు చేసే హీరోయిన్లు హఠాత్తుగా కొత్త సినిమా సైన్ చేయకపోతే? 'వాట్ నెక్ట్స్' అనే ప్రశ్న ఎదురవుతుంది. ఆ నాయికలు ఇతర భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ డైరీలో తెలుగు సినిమా లేకపోవడం ఫ్యాన్స్‌ని నిరుత్సాహ పరిచే విషయం. ప్రస్తుతం తెలుగులో సినిమా సైన్ చేయని నాయికల గురించి తెలుసుకుందాం.

వాట్ నెక్ట్స్

గ్యాప్ లేకుండా...

అటు కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా, ఇటు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో ఆకట్టుకున్న అనుష్క జోరు గతంతో పోలిస్తే ప్రస్తుతం తగ్గిందనే చెప్పాలి. ఏడాదికి ఐదారు తెలుగు సినిమాలు చేసిన ఆమె ప్రస్తుతం ఏడాదికి ఒక్క సినిమాతోనే సరిపెట్టుకుంటున్నారు. 2021, 2022లో అయితే అనుష్క కనీసం ఒక్క తెలుగు సినిమాలోనూ నటించలేదు. ఈ ఏడాది నవీన్ పొలిశెట్టి, అనుష్క జంటగా నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సెప్టెంబర్ 7న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇక నాన్‌స్టాప్‌గా సినిమాలు చేస్తానని, తెలుగులో గ్యాప్ లేకుండా ప్రాజెక్ట్స్ కమిట్ అవుతానని అన్నారు అనుష్క. ప్రస్తుతం 'కథనార్– ది వైల్డ్ సోర్సెరర్' చిత్రంతో మలయాళ ఇండస్ట్రీలో అడుగు పెడుతున్నారు. అయితే తెలుగులో కొత్త సినిమా ఏదీ సైన్ చేయలేదు.

సంవత్సరం విరామం

990			1.9300	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	4,44, 445	442	459	4,46, 447	జామాయిల్
991	444	0.87	0.8700	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	452	443	459	445	జామాయిల్ ఖాళీస్థలం
992	445	3.32	1.8500	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	450	446, 443	452, 442	449 ,448	జామాయిల్ ఖాళీస్థలం
993			1.1500	పట్టా	మండె శేఖకుమార్ (వేనుగోపాల్)	450	446, 443	452, 442	449, 448	జామాయిల్
994			0.3200	పట్టా	ఇతరులు	450	446, 443	452, 442	449, 448	జామాయిల్
995	446	1.99	0.7400	పట్టా	గొల్లమూడి కృష్ణ రెడ్డి (సుబ్బా రెడ్డి)	445	447	443	448	జామాయిల్ ఖాళీస్థలం
996			1.2500	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	445	447	443	448	జామాయిల్ ఖాళీస్థలం
997	447	0.32	0.3200	పట్టా	ఇతరులు	446	442	443	448	ఖాళీస్థలం
998	451	1.48	0.9000	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	454	452	453	450	జామాయిల్
999			0.5800	పట్టా	ఇతరులు	454	452	453	450	జామాయిల్
1000	452	1.72	1.7200	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	451, 453	444	459	445	జామాయిల్
1001	4531	0.83	0.2400	పట్టా	కొమిరిక నాగభూషణం (శేషయ్య)	458	452 454	459	4,51,	మామిడి జామాయిల్
1002			0.3500	పట్టా	కొమిరిక నాగభూషణం (శేషయ్య)	458	452	459	4,51, 454	
1003			0.2400	పట్టా	ఇతరులు	458	452	459	4,51, 454	మామిడి జామాయిల్
1004	4532	1.65	0.9200	పట్టా	చిట్టిగుంట పద్మావతమ్మ (వెంకటరమనయ్య)	458	452	459	4,51, 454	మామిడి జామాయిల్
1005			0.7300	పట్టా	గొల్లమూడి బాలసరస్వతి (గోపాల్ రెడ్డి)	458	452	459 454	4,51,	మామిడి జామాయిల్
1006	4533	0.73	0.2400	పట్టా	కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	458	452	459	4,51, 454	మామిడి జామాయిల్
1007			0.4900	పట్టా	ఇతరులు	458	452	459	4,51, 454	మామిడి జామాయిల్
1008	454	1.92	0.9600	పట్టా	ఎండేటి సుబ్బారావు (రామచంద్రయ్య)	456	450, 451	458, 453	455	జామాయిల్
1009			0.9600	పట్టా	యండేటి నాగేశ్వర రావు (రామచంద్రయ్య)	456	450 ,451	458 ,453	455	జామాయిల్
1010	455	2.28	1.1400	పట్టా	ఎండేటి సుబ్బారావు (రామచంద్రయ్య)	456	450	454	410	జామాయిల్
1011			1.1400	పట్టా	యండేటి నాగేశ్వర రావు (రామచంద్రయ్య)	456	450	454	410	మామిడి జామాయిల్
1012	456	7.30	0.3300	పట్టా	నానేబోయిన రాజమ్మ (చిన్న రామయ్య)	457	455, 454	458	407,408, 409,410	మామిడి జామాయిల్
1013			3.6300	పట్టా	సానిబోయిన చిన్నరామంజలయ్య (ఎర్ర జాలయ్య)	457	455, 454	458	407 ,408, 409,410	మామిడి జామాయిల్
1014			1.7800	పట్టా	పానాటి నారాయణ (పాపయ్య)	457	455, 454	458	407,408, 409,410	జామాయిల్ మామిడి
1015			1.5600	పట్టా	ఇతరులు	457	455, 454	458	407,408, 409,410	మామిడి జామాయిల్
1016	457	2.75	1.8100	పట్టా	రాజ విజయలక్ష్మి (మోహన్ రావు)	398, 396	456	458	405, 406	జామాయిల్
1017			0.9400	పట్టా	పొన్నతి నారాయణ (పాపయ్య)	398, 396	456	458	405, 406	జామాయిల్
1018	458	4.76	0.2000	పట్టా	కొమరిక నారాయణ (కోటిలింగం)	396, 391	453	459	457, 456,454	మామిడి బోరుబావి
1019			0.1900	పట్టా	కొమరిక శేషయ్య (కోటిలింగం)	396, 391	453	459	457,456, 454	మామిడి
1020			1.5800	పట్టా	కొమరిక కోటేశ్వర రావు (కోటిలింగం)	397, 391	453	459	458,456, 454	మామిడి
1021			2.7900	పట్టా	కొమరిక హరీష్ (కోటేశ్వర రావు)	396, 391	453	459	457, 456,454	
1022	460	1.05	1.0500	పట్టా	అల్ల కోటయ్య (జాలయ్య)	456	469	461	459	మామిడి
1023	462	0.21	0.2100	పట్టా	ఇతరులు	459	468	463,464	461	మామిడి
1024	464	2.65	1.1400	పట్టా	అల్ల కోటయ్య (జాలయ్య)	459	468, 469	465	463, 462	ఖాళీస్థలం
1025			0.2500	పట్టా	సానిబోయిన వెంకట రమన్నయ్య (జాలయ్య)	459	468, 469	465	463, 462	ఖాళీస్థలం
1026			0.5400	పట్టా	సానిబోయిన కోటయ్య (జాలయ్య)	459	468, 469	465	463, 462	ఖాళీస్థలం
1027			0.7200	పట్టా	ఇతరులు	459	468, 469	465	463, 462	ఖాళీస్థలం
1028	465	1.22	1.2200	పట్టా	అల్ల కోటయ్య (జలయ్య)	480	466	480	464	ఖాళీస్థలం
1029	466	3.30	0.8500	పట్టా	ఎండేటి సుబ్బారావు (రాంచంద్రయ్య)	4,64,465	467	480	468	జామాయిల్ ఖాళీస్థలం
1030			0.8200		దాసల శ్రీనివాసులు (సోమయ్య)	4,64, 465	467	480	468	జామాయిల్ ఖాళీస్థలం
1031			0.8000		జార సుబ్బారావు (నారయ్య)	4,64, 465	467	480	468	జామాయిల్ ఖాళీస్థలం
1032			0.8300		ఇతరులు	4,64, 465	467	480	468	జామాయిల్ ఖాళీస్థలం
1033	467	4.79	3.7900		ఇతరులు	466, 468	478, 479	480	470, 471,472	జామాయిల్
1034			0.5000		మండె ప్రసాద్ (సుబ్బారావు)	466, 468	478, 479	480	470, 471,472	జామాయిల్
1035			0.5000	పట్టా	మండె సుబ్రమణ్యం (సుబ్బారావు)	466, 468	478, 479	480	470, 471,472	జామాయిల్
1036	468	2.15	0.5150	పట్టా	శ్రీ రామమూర్తి నన్నిబోయిన (చిన్నలింగయ్య)	464	467	466	469, 470	జామాయిల్ ఖాళీస్థలం
1037			0.5200		పబ్బనబోయిన వెంకటేశ్వర్లు (వెంకటయ్య)	464	467	466	469, 470	జామాయిల్ ఖాళీస్థలం
1038			1.1150		ఇతరులు	464	467	466	469,470	జామాయిల్ ఖాళీస్థలం
1039	4691	3.21	3.2100	పట్టా	నన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	460	470	468	459	జామాయిల్
1040	4692	0.51	0.5100	పట్టా	నన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	460	470	468	459	జామాయిల్
1041	470	2.27	2.2700	పట్టా	నన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	469	471	468	459	జామాయిల్
1042	471	4.63	0.2300	పట్టా	నన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	470	472	467	459	జామాయిల్
1043			0.9200		పొన్నతి నారాయణ (పాపయ్య)	470	472	467	459	జామాయిల్
1044			1.1500		పెట్లుగారి భాస్కరరావు (వెంకటరామయ్య)	470	472	467	459	జామాయిల్ చెట్లు
1045			2.3300		పెట్లుగారి సీతారావమ్మ (వెంకటరమణయ్య)	470	472	467	459	జామాయిల్
1046	4722	3.92	3.9200	పట్టా	పొన్నతి సుబ్బులమ్మ (నారాయణ)	471	473	467	459	జామాయిల్
1047	473	1.98	1.9800	పట్టా	ఇతరులు	472	474	478	459	జామాయిల్
1048	474	5.94	1.0000	పట్టా	ఒబ్బన బోయిన వెంకటయ్య (యానాది)	473	475	478	459	జామాయిల్
1049			0.0800		కుంద శేఖర్‌రెడ్డి (రామచంద్రారావు)	473	475	478	459	
1050			0.0850		కుంద బృందావిరెడ్డి (రామచంద్రారెడ్డి)	473	475	478	459	
1051			0.0850		కుంద మోహన్‌రెడ్డి (రామచంద్రారెడ్డి)	473	475	478	459	జామాయిల్ ఖాళీస్థలం
1052			0.3100		గొల్లమూడి కృష్ణారెడ్డి (సుబ్బారెడ్డి)	473	475	478	459	జామాయిల్ ఖాళీస్థలం
1053			2.0000		మీర్యం వెంకటేశ్వర్లు (వెంకటస్వామి)	473	475	478	459	జామాయిల్ ఖాళీస్థలం
1054			2.3800		ఇతరులు	473	475	478	459	జామాయిల్ ఖాళీ స్థలం
1055	475	6.69	5.7600	పట్టా	గొల్లమూడి కృష్ణారెడ్డి (సుబ్బారెడ్డి)	474	499	476	459	జామాయిల్ ఖాళీస్థలం
1056			0.9300		గొల్లమూడి సుబ్బారెడ్డి (ఆదిరెడ్డి)	474	499	476	459	జామాయిల్ ఖాళీస్థలం
1057	477	1.29	0.3225	పట్టా	దావల ఈశ్వరమ్మ (సుబ్బారామయ్య)	478,479	98	481	476	ఖాళీస్థలం
1058			0.3225		దావల నాగరాజ్యం (నారాయణ)	478,479	98	481	476	
1059			0.3225		దావల సోమమ్మ (బ్రహ్మయ్య)	478,479	98	481	476	
1060			0.3225		దావల వెంకటేశ్వర్లు (వెంకటరామయ్య)	478,479	98	481	476	
1061	478	2.88	0.2900	పట్టా	మండె శేషగిరిరావు (వెంకటసుబ్బయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1062			1.1400		దావల వెంకట నర్సింహారావు (వెంకటసుబ్బయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1063			0.2900		మండె పూర్ణచంద్రరావు (ఆదెయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1064			0.1450		మండె కోటయ్య (వెంకటేశ్వర ప్రసాద్)	467	477	479	472, 473,474	జామాయిల్
1065			0.1450		మండె మురళీకృష్ణ (వెంకటేశ్వర ప్రసాద్)	467	477	479	472, 473,474	
1066			0.3000		ఇతరులు	467	477	479	472, 473,474	జామాయిల్
1067			0.5700		మండె వేణుగోపాల్‌రావు (శేషయ్య)	467	477	479	472, 473,474	
1068	482	5.42	1.0350	పట్టా	చెంచురెడ్డి సుబ్బారెడ్డి (వెంకటసుబ్బయ్య)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు
1069			0.5200		కాకర్ల చైతన్య (కృష్ణారావు)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు
1070			0.8300		దేవూరి ప్రభాకరరావు (కోటేశ్వరరావు)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు
1071			0.8300		గణేష్ గంగిరెడ్డి (అకిరెడ్డి)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు, ఇల్లు
1072			1.5800		కాకర్లపూడి శేషాద్రి కుమార్ (యానాద్రిరాజు)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు
1073			0.6250		పసుగంటి కనక వరలక్ష్మి (మల్లేశ్వరరావు)	483	481	485,486	481	చిన్నదేవల చెరువు
1074	483	6.81	0.5000	పట్టా	పాటపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1075			0.5150		కాకర్ల చైతన్య (కృష్ణారావు)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1076			1.6200		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1077			1.7400		కాకర్లపద్మ (కృష్ణారావు)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1078			0.8150		ఇతరులు	484	482	485	480	చిన్నదేవల చెరువు ఇల్లు, చెట్లు
1079			0.8100		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1080			0.4050		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1081			0.4050		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నదేవల చెరువు
1082	484	9.25	2.9700	పట్టా	ఎండేటి సుబ్బారావు (రామచంద్రయ్య)	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1083			0.4200		నన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1084			1.2000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1085			0.9900		కొమరిక వేములస్వామి (శేషయ్య)	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1086			0.9900		కొమరిక నర్సింహా (శేషయ్య)	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1087			2.6800		ఇతరులు	496,495	483,485	487	480	చిన్నదేవల చెరువు
1088	485	6.84	0.8200	పట్టా	పాటపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు
1089			1.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు
1090			1.8200		పసుగంటి శ్రీ వరలక్ష్మి (మల్లేశ్వరరావు)	484	486	487	4,83,482	చిన్న పెద్
1091			0.6000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు
1092			0.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు
1093			0.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు
1094			1.7000		పాటపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	486	487	483,482	చిన్నదేవల చెరువు

(మిగతా 10వ పేజీలో...)

(...9వ పేజీ తరువాయి)

1095	486	7.72	7.7200	పట్టా	కాశర్లపూడి శేషాప్రకుమార్ (యానాదిరాజు)	485	84,83, 82	81,487	482, 481,96	చేపల చెరువు
1096	494	1.5	0.5500	పట్టా	కవర్తపు లక్ష్మీప్రసాదరావు (వెంకటకృష్ణయ్య)	493	497,495	492	499	చేపల చెరువు
1097			0.5000		కవర్తపు సుధాకరరావు (వెంకటకృష్ణయ్య)	493	497 ,495	492	499	చేపల చెరువు
1098			0.4500		ఇతరులు	493	497 ,495	492	499	చేపల చెరువు
1099	495	2.13	1.2800	పట్టా	సన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజలయ్య)	494	484	492	497,496	చేపల చెరువు ఖాళీస్థలం
1100			0.3300		లక్ష్మం రాజు సుశీలమ్మ (వెంకటనరసరాజు)	494	484	492	497,496	
1101			0.1700		కొమరిక వేములస్వామి (శేషయ్య)	494	484	492	497,496	
1102			0.1700		కొమరిక నరసింహం (శేషయ్య)	494	484	492	497,496	
1103			0.1800		ఇతరులు	494	484	492	497,496	
1104	496	3.45	3.4500	పట్టా	సన్నిబోయిన చిన్నరామలింగయ్య (యర్రజాలయ్య)	498, 497	484	495	480	చేపల చెరువు
1105	497	1.59	1.5900	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	499, 494	496	495	498	చేపల చెరువు
1106	498	2.10	2.1000	పట్టా	ఇతరులు	502 ,499	496	497	480	ఖాళీస్థలం
1107	499	3.96	3.9600	పట్టా	ఇతరులు	500,	498 493	494 497	502	ఇమోయిల్, బావి
1108	500	0.27	0.2700	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	501	499	493	502	ఖాళీస్థలం
1109	502	2.90	2.9000	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	503, 501	498	500 , 499	480 , 459	ఖాళీస్థలం
1110	506	2.18	0.1800	పట్టా	జడసుబ్బారావు (నారయ్య)	516	505	507,508, 503	383	
1111			0.0950		జడశ్రీనివాసులు (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1112			0.0950		జడభాస్కర్ (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1113			0.0950		జడవెంకటేశ్వర్లు (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1114			0.2725		జడకోటేశ్వర రావు (సుబ్బులు)	516	505	507,508, 503	383	
1115			0.2725		జడకోటేశ్వర రావు (వెంకట్రామయ్య)	516	505	507,508, 503	383	
1116			0.2725		జడశ్రీనివాసులు (వెంకటేశ్వర్లు)	516	505	507,508, 503	383	
1117			0.2725		జడకోటేశ్వర రావు (యలమందయ్య)	516	505	507,508, 503	383	
1118			0.2725		జడనాగేశ్వర రావు (కోటిలింగం)	516	505	507,508, 503	383	
1119			0.1850		జడకోటేశ్వర రావు (నారయ్య)	516	505	507,508, 503	383	
1120			0.1675		ఇతరులు	516	505	507,508, 503	383	
1121	512	1.82	0.3000	పట్టా	కొక్కిలగడ్డ వెంకటేశ్వర్లు (నాంచారయ్య)	510, 511, 515	491, 492	513	503	చేపల చెరువు-2
1122			0.6550		బందారు ఉదయవాణి (రాధా కృష్ణయ్య)	510 ,511, 515	491, 492	513	503	
1123			0.6550		బందారుమనోరమ (నరసింహం)	510 ,511, 515	491 492	513	503	
1124			0.2100		చింతగింజలశ్రీనివాస్ (మాల్యాద్రి)	510 ,511, 515	491 492	513	503	
1125	513-1	1.76	1.7600	పట్టా	కొక్కిలగడ్డ వెంకటేశ్వర్లు (నాంచారయ్య)	514	491	48	515 512	చేపల చెరువు
1126	513-4	0.04	0.0200	పట్టా	బందారు ఉదయవాణి (రాధా కృష్ణయ్య)	514	491	48	515,512	చేపల చెరువు
1127			0.0200		బందారు మనోరమ (నరసింహం)	514	491	48	515,512	చేపల చెరువు
1128	517	2.18	0.5450	పట్టా	కొనిగేపోగురమేష్ (రాజు)	511	513,514	516	512	మామిడి
1129			0.5450		కొనిగేపోగులలితమ్మ (ప్రభాకర రావు)	511	513 ,514	516	512	మామిడి
1130			1.0900		జమ్మకావమ్మ (శ్రీరాములు)	511	513,514	516	512	మామిడి
1131	523	1.25	1.2500	పట్టా	కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	524	522	48	525	
1132	525	3.90	2.6000	పట్టా	పొన్నాతివెంకట సుబ్రమణ్యం (వెంకట సుబ్బయ్య)	526	521,522	524 ,523	521	మామిడి
1133			0.7200		కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	526	521 , 522	524 , 523	521	మామిడి
1134			0.5800		ఇతరులు	526	521,522	524,523	521	మామిడి
1135	527	3.45	0.7200	పట్టా	అలహరిశ్రీకాంత్ (రామారావు)	599	528	520	5,77,578	
1136			0.6050		బొచ్చువెంకట కృష్ణ (మల్లయ్య)	599	528	520	5,77,578	
1137			0.6050		బొచ్చుశ్రీనివాసులు (ముత్యాలు)	599	528	520	5,77,578	
1138			0.5100		రాపానిమస్తానమ్మ (లక్ష్మయ్య)	599	528	520	5,77,578	
1139			1.0000		జమ్మరమణమ్మ	599	528	520	5,77,578	
1140			0.0100		ఇతరులు	599	528	520	5,77,578	
1141	528	4.81	1.4200	పట్టా	చావలదేవదానం (సోమయ్య)	5,27,577	5,29,571	520	576	
1142			1.0000		పిగిలియనారమ్మ (ఓరుగల్లు)	5,27,577	5,29,571	520	576	
1143			0.4000		ధన్యాసిమాల్యాద్రి (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1144			0.3950		ధన్యాసిపోలయ్య (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1145			0.3950		ధన్యాసిసుబ్బారావు (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1146			0.5000		యనమలమహేశ్వరరావు (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1147			0.3500		యనమలరామయ్య (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1148			0.3500		యనమలమధు మోహనరావు (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1149	529-1	0.80	0.1350	పట్టా	చిట్టిబోయిన కోటేశ్వర రావు (కోటయ్య)	528	530	520	5,70,571	
1150			0.5300		ఇతరులు	528	530	520	5,70,571	
1151			0.1350		యనమల మహేశ్వర రావు (మాలకొండయ్య)	528	530	520	5,70,571	
1152	529-2	2.53	0.3600	పట్టా	చిట్టిబోయినకోటేశ్వర రావు (కోటయ్య)	528	530	520	5,70,571	
1153			0.4800		చిట్టిబోయినకామమ్మ (కోటేశ్వరరావు)	528	530	520	5,70,571	
1154			0.3700		జమ్ముఓబులు (సుబ్బారాయుడు)	528	530	520	5,70,571	
1155			0.8400		యనమలమహేశ్వరరావు (మాలకొండయ్య)	528	530	520	5,70,571	
1156			0.4800		ఇతరులు	528	530	520	5,70,571	
1157	530	4.88	0.6500	పట్టా	మతకలవనమ్మ (శ్రీరాములు)	5,29,570	531	520	562	
1158			0.7300		మున్నాఆనంద (శివరాం)	5,29,570	531	520	562	
1159			0.9000		పిగిలియనారమ్మ (ఓరుగల్లు)	5,29,570	531	520	562	
1160			0.3200		ధన్యాసిరాములు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1161			0.3200		ధన్యాసికొండలరావు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1162			0.3200		ధన్యాసిసుధాకరావు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1163			0.3000		ఒబ్బనబోయినకొండ బాబు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1164			0.3200		ఒబ్బనబోయినమహేశ్వర రావు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1165			0.3200		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1166			0.7000		మతకలవనమ్మ (శ్రీరాములు)	5,29,570	531	520	562	
1167	531	1.82	0.6200	పట్టా	ఒబ్బనబోయినకొండ బాబు (మాలకొండయ్య)	530	532	520	561	
1168			0.6000		ఒబ్బనబోయిన మహేశ్వరరావు (మాలకొండయ్య)	530	532	520	561	
1169			0.6000		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	530	532	520	561	
1170	533	1.51	1.5100	పట్టా	మండేవెంకట సాయికుమార్ (వెంకటరమణయ్య)	532	534	521	561	
1171	534	3.36	0.0800	పట్టా	జాటికకరుణకుమార్ (మార్.కే.వాడ్ ఫ్రాంక్లిన్)	533	535	520	561	
1172			1.0000		తోటకూరవర్మల (వెంకట వర ప్రసాద్)	533	535	520	561	
1173			0.5000		రాసానిపద్మ (వెంకటేశ్వర్లు)	533	535	520	561	
1174			1.0000		మండేవెంకట సాయికుమార్ (వెంకటరమణయ్య)	533	535	520	561	
1175			0.4400		జాటికకరుణకుమార్ (మార్.కే.వాడ్ ఫ్రాంక్లిన్)	533	535	520	561	
1176			0.3400		జాటికమధుగ్రేస్ లిన్ (జోసఫ్)	533	535	520	561	
1177	540-1	1.40	1.4000	పట్టా	ఇతరులు	539,541	382,516	519	541,542	మామిడి
1178	541	0.84	0.8400	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	539	540	540	542	మామిడి
1179	546	3.67	0.7000	పట్టా	జడశ్రీనివాసులు (సుబ్బయ్య)	561	549	543,545	547	సమాధి
1180			0.7000		జడభాస్కర్ (సుబ్బయ్య)	561	549	543,545	547	
1181			0.3500		జడవెంకటేశ్వర్లు (సుబ్బయ్య)	561	549	543,545	547	
1182			0.4500		వేల్పులమధు (మునలయ్య)	561	549	543,545	547	
1183			0.5500		జడసురేష్ (వెంకటేశ్వర్లు)	561	549	543,545	547	
1184			0.4600		ఇతరులు	561	549	543,545	547	
1185			0.4600		వేల్పులఓబులు (మునలయ్య)	561	549	543,545	547	
1186	547	1.00	0.5000	పట్టా	జమ్ముఆదిలక్ష్మి (వెంకటేశ్వర్లు)	561	549	546	548	
1187			0.5000		జమ్ముశ్రీను(ముత్యాలు)	561	549	546	548	
1188	551	5.12	4.0600	పట్టా	సన్నిబోయిన వెంకట రత్నమ్మ (నాగభూషణం)	552 553	550, 549	561, 548	550, 629	బావి-2
1189			1.0600		ఇతరులు	552,553	550,549	561,548	550,629	
1190	552	13.64	0.8450	పట్టా	చల్లాశేషయ్య (పెద కోటయ్య)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1191			0.8500		చల్లావేములస్వామి (కోటేశ్వరరావు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1192			0.8450		చల్లాకాంతమ్మ (రాములు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1193			1.0925		చింతపాటిశ్రీనివాసులు (ఆదినారాయణ)	556,555 554	551	553	629	జామాయిల్ మామిడి
1194			1.0925		చింతపాటిఅంజమ్మ (ఆదినారాయణ)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1195			1.0900		సన్నిబోయినవాగరాజు (నాగభూషణం)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1196			2.8800		నల్లాప్రమీల (కోటేశ్వరరావు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1197			1.0950		చల్లాసావిత్రమ్మ (అప్పల వెంకటేశ్వర్లు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1198			1.0000		గొల్లపోలుశ్రీకాంత్ (వెంకట కృష్ణయ్య)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1199			0.4600		ఇతరులు	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1200			2.3900		బొజ్జాశ్రీనివాసులు (వెంకయ్య)	556,555,	551	553	629	జామాయిల్ మామిడి
1201	553-1	1.10	0.9500	పట్టా	సన్నిబోయినవెంకట రత్నమ్మ (నాగభూషణం)	554	551	561	552	
1202			0.1500		ఇతరులు	554	551	561	552	
1203	553-2	3.40	1.7500	పట్టా	సన్నిబోయినవెంకట రత్నమ్మ (నాగభూషణం)	554	551	561	552	
1204			0.8500		మండేపూర్ణచంద్రరావు (అదేయ్య)	554	551	561	552	
1205			0.8000		ఇతరులు	554	551	561	552	
1206	556	0.95	0.9500	పట్టా	బొజ్జవెంకట శేషయ్య (వెంకయ్య)	557	552	555	629	జామాయిల్ పంట
1207	558	5.05	1.6800	పట్టా	ఉంగరాలసాయి అభినవ్ (శ్రీనివాసరావు)	581	557	560,559	581	AC షీట్తో నిర్మాణం, జామాయిల్ బోరుబావి
1208			3.3700		బుర్రిసుజాత (జనార్దన రావు)	581	557	560,559	581	
1209	560-2	2.13	0.1300	పట్టా	ఉంగరాలపుష్పావతి (క్రిష్ణయ్య)	581,565	559	561	558	జామాయిల్ నెల బావి
1210			1.0000		సుంకరబ్రహ్మారెడ్డి (కొండారెడ్డి)	581,565	559	561	558	
1211			1.0000		మొల్లకట్లలక్ష్మి కమలా కుమారి (పుల్లయ్య)	582,565	559	561	558	
1212	560-3	6.72	3.4700	పట్టా	ఉంగరాలసాయి అభినవ్ (శ్రీనివాసరావు)	581,565	559	561	558	జామాయిల్
1213			2.7500		బొర్రిసుజాత (జనార్దన రావు)	581,565	559	561	558	జామాయిల్
1214			0.5000		ఉంగరాలక్రిష్ణయ్య (వెంకయ్య)	581,565	559	561	558	
1215	562	4.44	2.5700	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	567	561	530	563	
1216			1.8700		మున్నాఆనంద (శివరాం)	567	561	530	563	
1217	563-1	1.95	0.5900	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	567	561	562	564	
1218			1.0000		అలహరిసుబ్బులు (వెంకటరామయ్య)	567	561	562	564	
1219			0.3600		ఇతరులు	567	561	562	564	
1220	563-2	1.24	0.5000	పట్టా	అలహరిలక్ష్మమ్మ (రంగయ్య)	567	561	562	564	
1221			0.7400		జమ్ముమాల్యాద్రి (ముత్యాలు)	567	561	562	564	
1222	564-1	0.76	0.2600	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	567	561	563	565	
1223			0.5000		ఇతరులు	567	561	563	565	
1224	564-2	0.18	0.1800	పట్టా	ఇతరులు	567	561	563	565	
1225	565	1.54	0.7700	పట్టా	జడ శ్రీనివాసులు (సుబ్బయ్య)	566	560,561	564	581	
1226			0.7700		జడభాస్కర్ (సుబ్బయ్య)	566	560,561	564	581	
1227	566	1.46	0.4800	పట్టా	ఇతరులు	567	565	567	581	
1228			0.5100		ఒబ్బనబోయిన కోటయ్య (రోశయ్య)	567	565	567	581	
1229			0.4700		జడకోటేశ్వర రావు (వెంకట్రామయ్య)	567	565	567	581	
1230	568	1.53	0.5200	పట్టా	జమ్ము మాలకొండయ్య (ఓబులు)	573	567	573,570, 569	567	
1231			0.5000		జమ్ముసరసింహం (ఓబులు)	573	567	573,570, 569	567	
1232			0.5100		జమ్ముశ్రీనివాసులు (సుబ్బారాయుడు)	573	567	573,570, 569	567	
1233	569	0.43	0.4300	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	570	567	567	568	
1234	570-1	4.27	0.4800	పట్టా	అలహరికాంతిశ్రీ (హరినాద్ బాబు)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1235			0.4700		అలహరిశ్రీకాంత్ (రామారావు)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1236			0.9900		మున్నాఆనంద (శివరాం)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1237			1.1700		మున్నాఆనంద (శివరాం)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1238			1.1600		మున్నామంజులవాణి (ఆనంద్)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1239	570-2	0.25	0.2500	పట్టా	అలహరికాంతిశ్రీ (హరినాద్ బాబు)	571 ,572	569,567 530	529	5,73,568	
1240	571	4.40	0.7400	పట్టా	ఇతరులు	5,28,575	570	529	572	
1241			0.4950		ఒబ్బనబోయిన వెంకటేశ్వర్లు (చినయానాది)	5,28,575	570	529	572	
1242			0.9750		అలహరిహరినాద్ బాబు (మనోహన రావు)	5,28,575	570	529	572	
1243			2.1900		అలహరిసుధాకరరావు (అదిమూర్తి)	5,28,575	570	529	572	
1244	572	2.87	1.0600	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	575	573,570	571	574,573	
1245			0.7500		అలహరిశ్రీకాంత్ (రామారావు)	575	573,570	571	574,573	

(మిగతా 11వ పేజీలో...)



‘కల్పతరువు’ విశాఖ

దేశంలో తొలి ఇండస్ట్రీ 4 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ కల్పతరువు

- తొలి దశలో 5 స్టార్టప్స్ ఏర్పాటు
- రెండో దశలో మరో 16 ఏర్పాటుకు రంగం సిద్ధం
- 13 సంస్థలు స్టీల్‌ప్లాంట్ సమస్యలపై పరిశోధనలు
- సాధారణ సమస్యలపై వినూత్న ఆవిష్కరణలకు సిద్ధంగా 8 స్టార్టప్‌లు
- ఆవిష్కరణలను మరిన్ని ప్రభుత్వరంగ సంస్థలకు విస్తరణ
- తాజాగా హిందుస్థాన్ షిప్‌యార్డ్‌తో ఒప్పందం
- ఎన్‌టీపీసీ, ఐవోసీఎల్ వంటి సంస్థలతో చర్చలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలు (కంపెనీ విలువ బిలియన్ డాలర్లకు చేరడం)గా ఎదగాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పానికి విశాఖ కేంద్రంగా మారుతోంది. పారిశ్రామిక రంగంలో నాలుగో తరం సాంకేతిక విప్లవంగా పేర్కొంటున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), రోబోటిక్, ఆటోమేషన్, బిగ్ డేటా వంటి టెక్నాలజీల్లో నూతన ఆవిష్కరణలకు కేంద్ర స్థానమవుతోంది. విశాఖపట్నంలో ఏర్పాటైన దేశంలోనే మొట్టమొదటి ఇండస్ట్రీ 4 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ‘కల్పతరువు’లో ఈ నూతన ఆవిష్కరణలపై పలు స్టార్టప్స్ సంస్థలు జోరుగా పరిశోధనలు సాగిస్తున్నాయి.

ఇండస్ట్రీ 4 ఆవిష్కరణలను ప్రోత్సహించేలా కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ), ఆంధ్రప్రదేశ్ ఇన్నొవేషన్ సొసైటీ, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్) సంయుక్తంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో కల్పతరువు పేరిట సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని రూ. 20 కోట్లతో ఏర్పాటు చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వేడి ఉక్కు ద్రావణం ప్రవహించే చోట్ల, అధిక వేడి ఉండే కొలిమిల వద్ద మనుషులు పనిచేయడం చాలా కష్టం. ప్రమాదాలు జరిగే అవకాశాలూ ఎక్కువ. ఇలాంటి చోట మానవరహితంగా పూర్తి ఆటోమేటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసేలా కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే కల్పతరువు ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా ఆర్‌ఐఎన్‌ఎల్ ఉక్కు తయారీలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పరిష్కారాన్ని చూపేలా పరిశోధనలు చేయడానికి ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్స్‌ను ప్రకటిస్తూ ఉంటుంది. ఇలా ఆర్‌ఐఎన్‌ఎల్ ఇచ్చిన సమస్యలపై పరిశోధన చేసి నూతన ఆవిష్కరణలను కనుక్కోవడానికి అనేక స్టార్టప్ సంస్థలు విశాఖ కల్పతరువును వేదికగా చేసుకొంటున్నాయి. తొలి దశలో అయిదు స్టార్టప్స్ పరిశోధనలు ప్రారంభించాయి. తాజాగా రెండో దశలో మరో 16 స్టార్టప్స్ ఆవిష్కరణలను ఎంపిక చేసినట్లు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) వైజాగ్ అడిషనల్ డైరెక్టర్ సురేష్ ‘సాక్షి’కి తెలిపారు. రెండు దశలతో కలిపి 21 స్టార్టప్‌లు ఇక్కడ ఏర్పాటవుతున్నాయి. గతంలో ఏర్పాటైన 5 స్టార్టప్‌లు, తాజా స్టార్టప్‌లలో 8 కంపెనీలు స్టీల్‌ప్లాంట్ (ఆర్‌ఐఎన్‌ఎల్) సమస్యలపై పరిశోధనలకు ఏర్పాటయ్యాయి. మిగతా 8 స్టార్టప్‌లు సాధారణ సమస్యలపై పరిశోధన చేస్తాయి. ఈ 8 సంస్థలు అందరికీ ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేలా వినూత్నమైన ఆలోచనలతో వచ్చాయని, అందుకే వాటిని ఎంపిక చేశామని సురేష్ చెప్పారు. తాజాగా వచ్చిన 16 స్టార్టప్స్ పరిశోధనల కోసం కల్పతరువులో ఇంక్యుబేషన్ సెంటర్‌తో పాటు ల్యాబ్, ఆర్థిక సహకారం వంటి ప్రయోజనాలను కల్పిస్తారు.

మరిన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు విస్తరణ

ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారానికే పరిమితమైన కల్పతరువును మరిన్ని ప్రభుత్వరంగ సంస్థలకు విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. తాజాగా మరో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ షిప్‌యార్డ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని సురేష్ చెప్పారు. త్వరలోనే షిప్‌యార్డ్ సమస్యలను నాలుగో తరం సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించేలా ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌టీపీసీ, విశాఖ పోర్టు, హెచ్‌పీసీఎల్ వంటి మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో మణప్పురం బ్రాంచి హెడ్ పావని

- ఖాతాదారుల బంగారం చోరీ కేసులో ముందడుగు
- షిర్డీలో పట్టుబడ్డ నిందితురాలు
- సన్నిహితుడితో కలిసి పక్కా పథకంతోనే ఆభరణాల చోరీ
- వీలున్నప్పుడల్లా కొన్ని నగలు తరలింపు
- 16వ తేదీ రాత్రి సన్నిహితుడితో కలిసి ఉడాయింపు





రెడ్డి వెంకట పావని (ఫైల్)

కంకిపాడు: కృష్ణా జిల్లా కంకిపాడులో ఉన్న మణప్పురం ఫైనాన్స్ సంస్థ శాఖలో 10.66 కిలోల బంగారు ఆభరణాల చోరీ కేసులో ప్రధాన నిందితురాలు రెడ్డి వెంకట పావనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సెల్‌ఫోన్ కాల్ లిస్ట్, ఇన్‌స్టాగ్రామ్ ఐడీ, ఇతర సాంకేతిక అంశాల ఆధారంగా పావని షిర్డీలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లారు. షిర్డీలో తనిఖీలు చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి కంకిపాడు తీసుకువస్తున్నట్లు సమాచారం. చోరీకి గురైన వాటిలో 70 శాతం బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

పక్కా పథకం ప్రకారమే..!

పక్కా పథకంతోనే పావని, ఆమె సన్నిహితుడు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడివాడ మండలం లింగవరానికి చెందిన పావని ఏడాదికి పైగా కంకిపాడు మణప్పురం బ్రాంచిలో పనిచేస్తున్నారు. కొన్నాళ్లు విజయవాడలో ఉన్న ఆమె నాలుగు నెలలుగా కంకిపాడు బస్టాండు సమీపంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆర్థికంగా స్థిరపడాలన్న ఆలోచనతో తనతో సన్నిహితంగా ఉండే వ్యక్తితో కలిసి అప్పట్నుంచే పథకం రచించారు. తన వద్ద ఉన్న తల్లిని తరచూ భీమవరంలో ఉన్న అక్క వద్దకు, పుణ్యక్షేత్రాల సందర్శనకు పంపించేవారు. నెల రోజులుగా బ్రాంచిలో సీసీ కెమెరాలు కూడా పనిచేయడలేదు. దీంతో వీలున్నప్పుడల్లా సంస్థలో ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను తరలించేవారు. ఇలా కంకిపాడు బ్రాంచిలో 951 మంది ఖాతాదారులకు చెందిన 10.66 కిలోల ఆభరణాలు చోరీ అయినట్లు పోలీసులు గుర్తించారు. గుడివాడ, భీమవరం వెళ్తున్నట్లు చుట్టపక్కల వారికి చెప్పి, వాటిని వేరే ప్రాంతాలకు తరలించేవారు. ఈనెల 16వ తేదీ రాత్రి బ్రాంచి మూసివేసిన తర్వాత పావని, ఆమె సన్నిహితుడు కారులో ఉడాయించినట్లు బ్రాంచి భవనం కింది భాగంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజి ద్వారా పోలీసులు గుర్తించారు కొద్ది దూరం వెళ్లిన తర్వాత వారిద్దరూ విడిపోయారు. ఆమె సన్నిహితుడు ఉన్న కారును పోలీసులు దావులూరు టోల్‌గేట్ వద్ద సీసీ కెమెరాల్లో గుర్తించారు. దాని ఆధారంగా కృత్తివెన్ను సమీపంలోని ఓ గ్రామానికి చెందిన ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె ఉన్న ఇంటిలో ఆమె సెల్‌ఫోన్, బంగారాన్ని ఉంచే జూట్ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ఆమె వద్ద మరో రెండు ఫోన్లతో బంధువులతో మాట్లాడినట్లు గుర్తించారు. సెల్‌ఫోన్ కాల్‌లిస్ట్ ఆధారంగా ఆమె అక్కని, తల్లిని విచారించారు. సెల్ ఫోన్ల ఆధారంగ షిర్డీలో ఉన్నట్లు గుర్తించి, అక్కడ అరెస్టు చేశారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శనివారం ॥ 21-10-2023

కశ్మీర్ పేరు చెప్తే అందమైన ప్రదేశాలే గుర్తొస్తాయి.
కాని ఆ లోయలో దాగిన రుచులు అన్వేషిస్తే తప్ప తెలియదు.
శాకాహారమైనా మాంసాహారమైనా స్వచ్ఛమైన దినుసులతో గుమ్మెత్తిస్తారు.
'మేము ఎలా వండుతామో నా వంట చూసి తెలుసుకోండి' అని
కశ్మీర్ వంట చేసి చూపుతోంది రుక్సార్ సయీద్.
కశ్మీర్ మహిళలు పెద్దగా పాల్గొనని
'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' తాజా సిరీస్‌కు రుక్సార్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.
పోటీని తట్టుకుని టాప్ 12లో నిలిచిన ఆమెను చూసి
కశ్మీర్‌లో ఆడవాళ్లు గర్విస్తున్నారు.

న్యూస్‌మేకర్



రుక్సార్ సయీద్

టేస్ట్ ఆఫ్ కశ్మీర్

సోనీ లివ్‌లో ప్రసారమవుతున్న తాజా సీజన్ 'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' కోసం రుక్సార్ సయీద్ (33) 'షబ్ దేక్' అనే కశ్మీరీ వంట చేసింది. 'ఇది మా అమ్మమ్మ నుంచి మా అమ్మకు, మా అమ్మ నుంచి నాకు అందిన వంట. ముదురు గుమ్మడికాయ, నాటుకోడి, ఆల్‌బకారా ఎండు గుజ్జు వేసి చేస్తాం. చాలా బాగుంటుంది' అంది. జడ్జీలుగా ఉన్న ప్రముఖ షెఫ్‌లు వికాస్ ఖన్నా, రణ్‌వీర్ బ్రార్, పూజా ధింగ్రా... కొద్దిగా రుచి చూసి 'అద్భుతం' అన్నారు. ఆమె ఇంకో ఎపిసోడ్‌లో 'షికారా రైడ్' అనే అల్పాహారం చేసింది. మటన్ కోఫ్తాను, పుదీనా మసాలాతో రంగరించి చేసింది. టేస్ట్ అదిరిందని వేరే చెప్పాలా?

'కశ్మీర్ లోయంతా రకరకాల మసాలా దినుసులు, మేం మాత్రమే తినే ఆకుకూరలు, కాయగూరలు ఉన్నాయి. వాటిని వండే పద్ధతి అందరికీ తెలియదు. మాస్టర్ షెఫ్ ద్వారా దేశమంతటికీ ఆ రుచులను తెలియజేయాలనుకుంటున్నాను' అంటుంది రుక్సార్ సయీద్.

ఆమె సంకల్పం గట్టిదిలాగుంది. తాజా సీజన్‌లో మహా మహా వంటగాళ్లు, వంటగత్తెలు పోటీ పడితే తుది జాబితాలో 22 మంది ఉంటే, వారిలో చాలామందిని అధిగ'మించి' టాప్ 12కు చేరింది రుక్సార్. దాంతో కశ్మీర్‌లో ఇప్పుడు ఈ షోను అక్కడి స్త్రీలు చూస్తున్నారు. రుక్సార్‌ను తమ ప్రతినిధిగా, తమ సామర్థ్యాలకు కొలమానంగా చూస్తున్నారు. 'ఆ సంతోషం చాలు నాకు. నన్ను స్ఫూర్తిగా తీసుకుని స్త్రీలు ముందుకు రావాలి' అంటుంది రుక్సార్.

ఫుడ్ టెక్నాలజీలో డాక్టరేట్

రుక్సార్ సయీద్‌ది పుల్వామా జిల్లాలోని పామ్‌పోర్ అనే ప్రాంతం. నిత్యం మంచు కురిసే ఈ ప్రాంతంలో కవులు ఎక్కువ. 'నేను కవిత్వం రాయను. కాని ప్లేట్‌లో పదార్థమే ఒక కవిత్వమంత అందంగా అమర్చగలను' అంటుంది రుక్సార్. ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్‌డీ చేసిన రుక్సార్ అందరిలా ఏ లెక్చరర్ పోస్ట్‌కో వెళ్లలేదు. 'నాకు ఆహారం మీద సంపూర్ణ అవగాహన ఉంది. ముఖ్యంగా ఫ్రోజెన్ ఫుడ్‌ను సరిగా అమ్మగలిగితే తక్షణం వేడి చేసుకుని తినాలనుకునేవారికి మేలు జరుగుతుంది. కాని ఆహారంలో కల్తీ ఎక్కువ. ఈ కల్తీ విషంతో సమానం. అందుకే నేను ఏ కల్తీ లేని ఫ్రోజెన్ ఫుడ్‌ను అమ్మాలని ఖాలిస్ ఫుడ్స్ పేరుతో చిన్న సంస్థను మొదలుపెట్టాను. చికెన్ ఉత్పత్తులను కశ్మీర్‌లో అమ్ముతున్నాను. కశ్మీర్‌లో ఉద్యోగం చేయడం కన్నా ఉద్యోగాలు కల్పించడమే ఎక్కువ అవసరం అని నేను భావిస్తాను. నిరుద్యోగం పోవాలంటే ఇలాగే చేయాలి. నా సంస్థ బాగా నడుస్తోంది. కాని దేశ వ్యాప్తంగా పంపాలంటే కొన్ని చిక్కులు ఉన్నాయి. ఈ లోపు నేను, నా బ్రాండ్ తెలియడానికి మాస్టర్ షెఫ్ ప్రోగ్రామ్‌కు వచ్చాను' అని తెలిపింది రుక్సార్.



అంతే తేడా

'వంట అందరు ఆడవాళ్లూ చేస్తారు. కాని ఫుడ్ షోలలో ఆ వంటను శాస్త్రీయంగా చేయాలి. అంతే తేడా. కశ్మీర్‌లో వంట తెలిసిన యువతీ యువకులు బాగానే ఉన్నారు. నేను ఈ షో ద్వారా గడించిన అనుభవంతో వారికి సాయం చేయాలనుకుంటున్నాను. ఆహారం తయారు చేయడంలో మెళకువలు తెలిపి వారు ఫుడ్ జాయింట్‌లు ఏర్పాటు చేసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడేలా చూడాలనుకుంటున్నాను. ఇందుకు కావాల్సిన సామాగ్రి నేనే సమకూరుస్తాను' అంది. ఒక కొడుకు, ఒక కూతురు ఉన్న రుక్సార్ తన భర్త సాదిక్ అహ్మద్ సహకారం వల్లే ఇలా షోకు వచ్చినట్టుగా తెలిపింది. 'ఆడవాళ్లూ.. ప్రయత్నించండి. ఓడిపోవద్దు' అనేది రుక్సార్ సందేశం.

(...10వ పేజీ తరువాయి)

1246			1.0600		నక్కానవనీతం (పొట్టయ్య)	575	573,570	571	574,573	
1247	576-1	1.48	0.7400	పట్టా	అప్పాదికాంతమ్మ (నారాయణ)	577	575	528	574	
1248			0.7400		దాపలదేవదానం (సోమయ్య)	577	575	528	574	
1249	576-2	1.61	1.0100	పట్టా	వేల్పులకొండయ్య (మునలయ్య)	577	575	528	574	
1250			0.6000		సున్నామంజులవాణి (ఆనంద్)	577	575	528	574	
1251	578-1	2.11	0.7000	పట్టా	యనమలరామయ్య (మాలకొండయ్య)	599	577	527	579	
1252			0.5500		యనమలమధు మోహనరావు (మాలకొండయ్య)	599	577	527	579	
1253			0.8600		కునిగల్లపూడిసుబ్రహ్మణ్యం (గురవయ్య)	599	577	527	579	
1254	578-2	2.08	1.1500	పట్టా	నల్లాప్రమీల (కోటేశ్వరరావు)	599	577	527	579	
1255			0.9300		కునిగల్లపూడిసుబ్రహ్మణ్యం (గురవయ్య)	599	577	527	579	
1256	579	2.93	2.9300	పట్టా (లక్ష్మి రెడ్డి)	పిల్లిరామకృష్ణా రెడ్డి	599	580,574	578	580 నెలబావి	జామాయిల్
1257	580-1	0.25	0.2500	పట్టా	అలహరిశ్రీకాంత్ (రామారావు)	599	574	579	581	
1258	583-2	4.23	0.1600	పట్టా	వంగరాలవెంకటలక్ష్మి (శ్రీనివాసరావు)	599	584	582	596,597 586,587	జామాయిల్
1259			1.0000		గాలిపడిసాయిచంద్ (ఉమామహేశ్వరరావు)	599	584	582	596,597, 586,588	జామాయిల్
1260			1.0000		జాగర్లమూడి వెంకటసుబ్బారావు (శేషయ్య)	599	584	582	596,597 586, 589	జామాయిల్
1261			1.0350		ఒబ్బనబోయిన మహేశ్వరరావు (మాలకొండయ్య)	599	584	582	596,597 586,590	జామాయిల్
1262			1.0350		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	599	584	582	596,597, 586,591	జామాయిల్
1263	583-3	4.50	1.3000	పట్టా	ఒబ్బనబోయిన వెంకటేశ్వర్లు (చినయానాది)	599	584	582	586	జామాయిల్
1264			1.1200		ఉంగరాలశ్రీనివాసరావు (కృష్ణయ్య)	599	584	582	586	జామాయిల్
1265			0.6000		ఆదుసుమల్లిహేమకుమారి (వెంకటేశ్వర్లు)	599	584	582	586	జామాయిల్
1266			0.6900		జమ్ములబ్రహ్మయ్య (మాలకొండయ్య)	599	584	582	586	జామాయిల్
1267			0.1900		ఒబ్బనబోయినలక్ష్మమ్మ (యానాది)	599	584	582	586	జామాయిల్
1268			0.6000		ఒబ్బనబోయినపుల్లయ్య (యానాది)	599	584	582	586	జామాయిల్
1269	584	4.60	3.6800	పట్టా	అలహరివెంకటేశ్వరరావు (రామయ్య)	599	584	582	586	మామిడి చెట్లు
1270			0.9200		ఉంగరాలశ్రీనివాసరావు (కృష్ణయ్య)	599	584	582	586	మామిడి చెట్లు
1271	585	2.34	2.3400	పట్టా	అలహరివెంకటేశ్వరరావు (రామయ్య)	586	589	584	589	
1272	589	8.52	0.0050	పట్టా	అలహరిమన్మోహనరావు (ఆదిమూర్తి)	588	629	5,84,585	590,	మామిడి చెట్లు
1273			1.0300		అలహరిలోభస్ బాబు (మన్మోహనరావు)	588	629	5,84,585	590,	
1274			0.1700		అలహరిహరినాథ్ బాబు (మన్మోహన రావు)	588	629	5,84,585	590,	
1275			0.4300		అలహరివంశీ ధర్ (మన్ మోహన్ రావు)	588	629	5,84,585	590,	
1276			0.4250		అలహరిఆదిమూర్తి (మన్ మోహన్ రావు)	588	629	5,84,585	590,	
1277			2.0600		అలహరిజయంత్ మైనర్‌గా (బాలకృష్ణ)	588	629	5,84,585	590,	
1278			2.0500		అలహరివెంకటేశ్వరరావు (రామయ్య)	588	629	5,84,585	590,	
1279			2.3500		అలహరిఅనూరాధ (బాలకృష్ణ)	588	629	5,84,585	590,	
1280	610	0.21	0.2100	పట్టా	దావలరమణయ్య (మీరాసాహెబ్)	19	16	18	19	చిన్నవేపల చెరువు
1281	614	5.16	5.1600	పట్టా	మన్నూరుశివానంద ప్రభు (కేశవ ప్రభు)	613	61	19	61	చిన్నవేపల చెరువు
		మొత్తం	951.77							

2018 భూసేకరణ , పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిత నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వబడ్డమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, యినుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకుతున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- హరి నారాయణన్.యం, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

ఆమె సక్సెస్ మంత్రా...

● సందర్భం

వ్యూహ చతురత వృత్తి నిబద్ధత

అనుభవం నేర్పిన పాఠాలు అద్భుత విజయాలను సొంతం చేస్తాయి. రెండు దశాబ్దాలకు పైగా ఎన్నో కార్పొరేట్ కంపెనీలలో పని చేసిన ఇప్సితా దాస్‌గుప్తా ఎన్నో విలువైన పాఠాలను నేర్చుకుంది. అమెరికాలో యాపిల్ సర్వీసెస్‌లో సీనియర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకుంది.
తాజాగా... అమెరికన్ మల్టీ నేషనల్ ఐటీ కార్పొరేషన్ 'హెచ్‌పీ ఇండియా' సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్‌వీపీ), మేనేజింగ్ డైరెక్టర్‌గా నియామకం అయింది...


ఇప్సితా దాస్‌గుప్తా

పనిలోని కష్టమే ఇష్టమైతే అంతకంటే సుఖం ఏమున్నది?

కొలంబియా యూనివర్శిటీలో మ్యాథ్స్, ఎకనామిక్స్‌లో డిగ్రీ, హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ చేసిన ఇప్సితా ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీలలో పనిచేసింది. ముంబై రోడ్లపై ఉరుకులు, పరుగులు, పని భారంతో నిద్రలేని రాత్రులు ఆమెకు కొత్తేమీ కాదు.

కుటుంబ జీవితాన్ని, వృత్తి జీవితాన్ని సమన్వయం చేసుకోడంలో సమస్యలు తలెత్తాయి.

'నాకు కష్టంగా ఉంది' అని మాత్రం ఎప్పుడూ అనుకోలేదు.

ఎన్నో కంపెనీలలో మార్కెటింగ్, స్ట్రాటజీ విభాగాలకు నేతృత్వం వహించి మన దేశంతో సహా బంగ్లాదేశ్, శ్రీలంకలలో పనిచేసింది ఇప్సితా. ఆఫీస్ గదికే పరిమితం కాకుండా జనాల్లోకి వెళ్లి క్లయింట్స్ అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండేది. వాటికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించుకునేది.

యాపిల్‌కు ముందు స్టార్ ఇండియా ప్రెసిడెంట్ ఆఫ్ కార్పొరేట్ స్ట్రాటజీ, జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ దక్షిణ ఆసియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన ఇప్సితా వృత్తికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తుంది. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరితో చర్చిస్తుంది.

'తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవచ్చునేమోగానీ, ఆ నిర్ణయం ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను వెనక్కి తీసుకోలేదు. అందుకే ఒక నిర్ణయం తీసుకునే ముందు వంద కోణాల్లో ఆలోచిస్తాను' అంటుంది ఇప్సితా.

ఉద్యోగంలోకి అప్పుడే వచ్చిన రోజుల్లో ఇప్సితాలాంటి కొత్త ఉద్యోగులకు సీనియర్‌ల నుంచి వినిపించిన మాట 'ఇలా ఎవరైనా ఆలోచిస్తారా?'

'మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?' అనే ప్రశ్నకు ఇప్సితా చెప్పే జవాబు...
వీరు వారు అని కాదు. నేను మాట్లాడే ప్రతి వ్యక్తి నుంచి ఎంతో కొంత ఇన్‌స్పైర్ అవుతుంటాను. సాధారణ ప్రజల నుంచి ఇన్వెస్టర్‌లు, లీడర్‌లు, ఆర్టిస్టుల వరకు నాకు ఎంతోమంది రోల్ మోడల్స్ కనిపిస్తారు'

అందరిలాగే ఇప్సితా ఆలోచించినట్లయితే ఆమెకు ఇంత పేరు వచ్చేది కాదేమో.

'ఇలా కూడా చేయవచ్చు... అంటూ సంప్రదాయ విధానాలకు భిన్నంగా ఆలోచించేదాన్ని. ఇది సీనియర్‌లకు రుచించేది కాదు. అయితే నా ఆలోచనల్లో సత్తా ఉందని ఆ తరువాత నిరూపణ అయింది' అంటుంది ఇప్సితా.

వృత్తిరీత్యా ఇప్సితా దాస్‌గుప్తా ఒక సమస్యకు పరిష్కారం వెదకగానే పని అక్కడితో ఆగిపోదు. 'మేమున్నాం' అంటూ కొత్త సమస్యలు పుట్టుకొస్తుంటాయి. గత సమస్యలతో వీటికి పోలిక ఉండకపోవచ్చు. కొన్నిసార్లు పరిష్కారం దుర్భేద్యంగా అనిపించవచ్చు. ఇలాంటి సమయంలోనే వ్యూహకర్తలు చురుగ్గా ఆలోచించాలి.

వ్యూహకర్తగా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన ఇప్సితా దాస్‌గుప్తా ఎంతోమందికి రోల్ మోడల్‌గా నిలిచింది.

నేను జయించాను

వైద్యులు రోగులకు వైద్యం చేస్తారు. పేషెంట్ వ్యాధిని అంచనా వేసి, పరీక్షలతో నిర్ధారణకు వచ్చి, సిలబస్‌లో చదివిన సమాధానాలతో వైద్యం చేస్తారు. మరి... అప్పటి వరకు లేని కొత్త రోగం వస్తే? చికిత్స కోసం అప్పటికే చదివిన సిలబస్‌లో సమాధానం ఎలా వెతకాలి? వైద్య విద్యలో చెప్పని పాఠాల కోసం అన్వేషణ ఎలా మొదలు పెట్టాలి? అందుకే... 'పేషెంట్‌లు, పరిశోధనలే నా గురువులు' అన్నారు డాక్టర్ మురళీకృష్ణ. ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ... నిర్ధారిత ప్రయోగాలు, నిరూపిత సమీకరణలతో వైద్యం చేయడానికే పరిమితం కాకూడదు. రోగికి అవసరమైన కొత్త సమీకరణాలను వైద్యులు సృష్టించగలగాలన్నారు. బ్రాండ్స్ ఇంపాక్ట్ సంస్థ విశేషంగా వైద్యసేవలందించిన వైద్యులను ఇటీవల న్యూఢిల్లీలో గౌరవించింది. పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ 'హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023' పురస్కారం అందుకున్నారు తెలుగు డాక్టర్ మురళీకృష్ణ.


డాక్టర్ మురళీకృష్ణ

మైక్రో బయాలజీ నడిపించింది!

"మాది అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రాపురం. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్, అదే కాలేజ్‌లో ఎం.డీ (మైక్రో బయాలజీ) కూడా చేసి, సాంక్రమిక వ్యాధుల నిపుణుడిగా ప్రాక్టీస్ చేస్తున్నాను. మైక్రో బయాలజీలో చేరడం ఇష్టంతో కాదని చెప్పడానికి ఏ మాత్రం మొహమాట పడను. సీటు వచ్చిన కోర్సుతో రాజీ పడిపోయాను. కానీ కోర్సు మొదలైన తర్వాత ఏర్పడిన ఆసక్తిని మాటల్లో వర్ణించలేను. నేరుగా వైద్యం చేయడం కంటే వైద్యరంగానికి అవసరమైన తెర వెనుక కృషి చాలా సంతృప్తినిచ్చింది. గర్భిణులు, ఇతర వ్యాధిగ్రస్థులకు పరీక్షల కోసం సేకరించిన రక్త నమూనాలను తీసుకుని ఎయిడ్స్ వైరస్ గురించి ప్రభుత్వం చాలా గోప్యంగా పరీక్షలు నిర్వహించేది. మనదేశంలో వెయ్యిలో 15 మందిలో ఎయిడ్స్ వైరస్ ఉన్నట్లు, అది దక్షిణాది ఆఫ్రికా దేశాల నుంచి మనదేశంలోకి వస్తున్నట్లు తెలుసుకున్నాం. దేశంలో ప్రభుత్వ సంస్థల దగ్గర ఉన్న సమాచారమంతటినీ సేకరించాను. అన్ని సంస్థల దగ్గరున్న సమాచారం కంటే ఎక్కువ డాటా నా దగ్గరుంది. అప్పట్లో మనదగ్గర ఎయిడ్స్‌కి వైద్యం చేసే డాక్టర్‌లు లేరు. అనుబంధ సమస్యలకు వైద్యం చేసే నిపుణులే హెచ్‌ఐవీకి కూడా మందులిచ్చేవారు. ఆ ఖాళీని భర్తీ చేయాలనుకున్నాను. రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి హెచ్‌ఐవీ ఫిజీషియన్‌ని నేనే.

వారానికి ఇద్దరు పేషెంట్‌లు!

సొంత ప్రాక్టీస్ మొదలుపెట్టింది 2000లో. మొదట్లో వారానికి ఇద్దరు లేదా ముగ్గురు పేషెంట్‌లు వచ్చేవారు. దాంతో నా సమయాన్ని ఎయిడ్స్ అధ్యయనానికి ఉపయోగించాను. ప్రముఖ పరిశోధకులందరూ శాస్త్రం ఆధారంగా ఎయిడ్స్‌కు వైద్య శోధన మొదలు పెట్టారు. నా అధ్యయనం , పరిశోధనలను పేషెంట్ వైపు నుంచి మొదలు పెట్టాను. ఎయిడ్స్‌కి మాంటూక్స్ టెస్ట్ అలాంటిదే. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు వ్యాధినిరోధక శక్తిని కోల్పోయి టీబీ సోకడం సర్వసాధారణంగా జరిగేది. ఎయిడ్స్ మరణాల్లో ఎక్కువ టీబీ మరణాలే ఉండేవి. '13వ ఇంటర్నేషనల్ ఎయిడ్స్ కాన్ఫరెన్స్' సౌత్ ఆఫ్రికాలోని దర్బన్‌లో జరిగింది. ఆ సదస్సులో నేను 'మాంటూక్స్ టెస్ట్' ఎయిడ్స్ తీవ్రత పట్ల ఒక అంచనాకు రావచ్చని చెప్తూ నా పరిశోధన పత్రాన్ని సమర్పించాను. అది ఎయిడ్స్ చికిత్సలో కొత్త దృక్పథానికి దారి తీసింది. ఎయిడ్స్ చికిత్సలో వైద్యం మొదలు పెట్టిన వారం రోజుల నుంచి రికవరీ స్పష్టంగా తెలుస్తుంది. అయితే జీవితకాలం మందులు వాడాల్సిందే. పేషెంట్ తిరిగి తన పనులకు వెళ్లగలిగేటట్లు చేయడం నా వైద్యం ఉద్దేశం. ఈ వ్యాధి పేదవాళ్లలోనే ఎక్కువ. వారికి వైద్యం చేయడంలో టెస్ట్‌ల మీద ఆధారపడకుండా వ్యాధి లక్షణాలు, చిహ్నాలను బట్టి తీవ్రతను అంచనా వేసి చికిత్స చేస్తాను. అలాగే రెండం చెల ఔషధాలతో వైద్యం చేయడం కూడా నేను చేసిన మరో ప్రయోగం. ఫ్రాన్స్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ సింపోజియమ్ హెచ్‌ఐవీ ఎమర్జింగ్ మెడిసిన్' సదస్సులో పేపర్ సమర్పించాను. నేను ప్రతిపాదించిన పదేళ్ల తర్వాత 2019 నుంచి ఇప్పుడు అంతర్జాతీయంగా టూ డ్రగ్స్ చికిత్సనే అనుసరిస్తున్నారు.

కోవిడ్‌కి ఇంట్లోనే వైద్యం

కోవిడ్ వైద్యరంగానికి పెద్ద సవాల్ అనే చెప్పాలి. ఒక వ్యాధికి మందులు రావాలంటే దశాబ్దాల పరిశోధన తర్వాత మాత్రమే సాధ్యం. కొత్త వ్యాధి, పైగా ఒక్కసారిగా విజృంభించినప్పుడు రోగులందరికీ ఒకేసారి నాణ్యమైన వైద్యం అందించడం ఎవరికీ సాధ్యం కాదు. వ్యాధి విస్తరించినంత వేగంగా ప్రత్యామ్నాయాల అన్వేషణ కూడా జరగాలన్న ఆలోచనతో సులభంగా, చవగ్గా దొరికే మందులతో హోమ్‌కేర్ కిట్ రూపొందించాను. కోవిడ్ మీద అవగాహన కోసం వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాను. ఒక్కో పోస్ట్ వేలసార్లు షేర్ అయింది. వైద్యం కోసం పేషెంట్‌లు అప్పుల పాలు కాకూడదనేది నా పాలసీ. అందుకోసమే నా తాపత్రయమంతా. కోవిడ్ మీద కూడా అవగాహన పుస్తకం తెచ్చాను. కోవిడ్ తర్వాత వస్తున్న సమస్యల మీద అధ్యయనం ఇంకా కొనసాగుతోంది. నాలుగు ఇంటర్నేషనల్ సెమినార్‌లలో పేపర్‌లు ప్రెజెంట్ చేశాను. ఇంకా చేస్తాను కూడా. ఒక డాక్టర్‌గా వైద్యరంగం నేర్పించిన జ్ఞానంతో పేషెంట్‌లను ఆరోగ్యవంతులను చేయడానికి కృషి చేయడం అనేది నూటికి తొంభై తొమ్మిది మంది చేసే పని. నా కృషితో వైద్యరంగానికి తోడ్పాటు అందించడం నా విజయం. మొదట ఆరోగ్యపరంగా నన్ను నేను జయించాను. ఆ తర్వాత జీవితాన్ని జయించాను. మా ఇంట్లో తొలి వైద్యుడిని నేనే. నా పిల్లలిద్దరిలో ఎవరూ వైద్యరంగం పట్ల ఆసక్తి చూపకపోవడమే మనసుకు బాధ కలిగించే విషయం" అన్నారు ప్రజారోగ్య పరిరక్షణలో జీవన సాఫల్య పురస్కారం అందుకున్న డాక్టర్ మురళీకృష్ణ.

– వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి



'హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డ్ 2023' అందుకుంటున్న డాక్టర్ మురళీకృష్ణ

ఎయిడ్స్ అవగాహన వ్యాసాలు

హెచ్‌ఐవీ గురించి మన సమాజంలో విపరీతమైన భయం రాజ్యమేలుతున్న రోజులవి. ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం కోసం నగరాలు, పట్టణాలు, చిన్న కాలనీలు, గ్రామాల్లో ఐదు వందలకు పైగా సమావేశాల్లో ప్రసంగించాను. వయోజనుల్లో అవగాహన కోసం 'అక్షర గోదావరి' పేరుతో క్లుప్తంగా, సరళంగా సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రాశాను. మొదట మా జిల్లాలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టును తర్వాత అన్ని జిల్లాలకూ విస్తరించారు. ఆశ వర్కర్స్, రీసోర్స్ పర్సన్స్‌కి ప్రామాణిక గ్రంథంగా నా రచననే తీసుకున్నారు. హెచ్‌ఐవీ గురించిన అవగాహన వ్యాసాలతో 'ఎయిడ్స్' పేరుతో పుస్తకాన్ని ప్రచురించాను. ఆ పుస్తకం పునర్ముద్రణలతో పదేళ్లలో ఎనిమిది వేల కాపీలు అమ్ముడవుతుందని నేను కూడా ఊహించలేదు. ఎంబీబీఎస్‌లో కాలేజ్ మ్యాగజైన్‌కి ఎడిటర్‌గా పని చేసిన అనుభవమే ఇప్పటికీ నా అధ్యయనాలన్నింటినీ అక్షరబద్ధం చేయిస్తోంది.

– డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ఎం.డి.,
కాకినాడ, ఆంధ్రప్రదేశ్







Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.